
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఆదివారం19, మే 2024




## శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికకు పకడ్బందీ ఏర్పాట్లు

-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా



2 లో..

# కలిసి పనిచేద్దాం....
# సమస్యలు పరిష్కరించుకుందాం

- వైద్య సేవలు మెరుగుపడాలి
- ఉపాధ్యాయులు నిబద్దతో పనిచేయాలి
- సమన్వయమే పనున జాప్యానికి కారణం.
- సమస్యలు నా దృష్టికి తేండి, ప్రభుత్వానికి విన్నవిస్తా
- డయాల్సిస్ యూనిట్ల కోసం భట్టికి వినతి పత్రం అందజేశా.
- జెడ్ పీ సమావేశంలో ఎమ్మెల్యే కూనంనేని



2 లో..



చుంచుపల్లి,సూర్య (మేజర్‌న్యూస్) -

కలిసికట్టుగా పనిచేసి సమస్యలు పరిష్కరించుకుందామని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం జిల్లా జిల్లా ప్రజాపరిషత్ సమావేశమందిరం లో జిల్లా ప్రజా పరిషత్ చైర్ మెన్ కంచర్ల చంద్రశేఖర్రావు అధ్యక్షతన ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పారిశుధ్య కార్యక్రమం, గ్రామీణ నీటి సరఫరా, జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖ,జిల్లా సమన్వయ ఆసుపత్రి సేవలు, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాది హామి పథకము, జిల్లా విద్యాశాఖ, జిల్లా వ్యవసాయ శాఖ కార్యక్రమములపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కంచర్ల మాట్లాడుతూ గత సమావేశంలో చర్చించిన సమస్యలు కొంత పరిష్కరించ బడ్డాయని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కొన్ని చోట్ల ప్రారంభానికి నోచుకోలేదని, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఈ విషయమై దృష్టి సారించాలని కోరుతూ, విద్యా సంవత్సరము ప్రారంభం అవుతున్నందున కొరతగా ఉన్న మండల విధ్యాశాఖాధికారుల భర్తీపై కూడా శ్రద్ధ తీసుకోవాలని కోరారు.



సూర్య
www.suryaa.com
ఆదివారం19, మే 2024

# శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికకు పకడ్బందీ ఏర్పాట్లు



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)– వరంగల్, ఖమ్మం,నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక ఏర్పాట్లు వేగవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ఏఆర్వో లు, నోడల్ ఆఫీసర్లు, తాసిల్దార్లతో పోలింగ్ అధికారుల నియామకం, ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక పోలింగ్ ఈ నెల 27న, కౌంటింగ్ జూన్ 5న ఉన్నట్లు తెలిపారు. పోలింగ్ కు పోలింగ్ సిబ్బంది నియామకం చేయాలన్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు 55 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుచేస్తున్నట్లు ఆమె తెలిపారు. 76 మంది పివోలు, 76 మంది ఏపీవోలు, 160 మంది ఓపిఓ లు అవసరం ఉన్నట్లు, ఈ దిశగా సిబ్బంది ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ విధులకు సిబ్బందిని నియమించాలన్నారు. పోలింగ్ సిబ్బందికి శిక్షణకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్నందున ఏ దశలోనూ తప్పిదాలకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 40,106 మంది పట్టభద్రుల ఓటర్లు నమోదుకాగా, ఇందులో 22,590 మంది పురుషులు, 17516 మంది మహిళలు ఉన్నారన్నారు. 5 ఫ్లయింగ్ స్క్వాడ్, 5ఎంసిసి బృందాలు ఏర్పాటుచేసి, నిఘా పకడ్బందీగా చేపట్టాలన్నారు. సెక్టార్ అధికారుల నియామకం పూర్తి చేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ఆర్డీవోలు, తహశీల్దార్లు సందర్శన చేసి, వసతుల కల్పన చూడాలన్నారు. బ్యాలెట్ పత్రాల తనిఖీ బృందం పోలీస్ గార్డ్ తో వెళ్లి తీసుకొని రావాలన్నారు. ఓటర్ స్లిప్పుల పంపిణీ ఎంతో ముఖ్యమని, ఓటరుకు తమ ఓటుహక్కు ఎక్కడ ఉందో తెలియాలని, కావున 100 శాతం ఓటరు స్లిప్పుల పంపిణీ చేయాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో ఉంటుందని, రిసిప్షన్ కేంద్రం నల్గొండలో వుండనున్నట్లు కలెక్టర్ తెలిపారు.రూట్ల ఏర్పాటుకు కార్యాచరణ చేసి, రవాణా ప్రణాళికా చేయాలన్నారు. బందోబస్తు చర్యలు పకడ్బందీగా చేపట్టాలన్నారు.అనంతరం ఆర్డీవోలు, తాసిల్దార్లతో పెండింగ్‌లో ఉన్న ధరణి, మీసేవ, ప్రజావాణి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధరణి పోర్టల్ లో పెండింగ్‌లో ఉన్న అన్ని దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాబోయే 15 రోజుల్లో దరఖాస్తులు అన్ని పూర్తి చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న సందర్భంలో విద్యార్థులు మీ సేవలో దరఖాస్తు చేసుకున్న కుల, ఆదాయ తదితర దరఖాస్తులు అన్ని సత్వరమే పరిష్కరించాలని విద్యార్థులు ఇబ్బందులకు గురికాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులన్నిటిని పరిష్కారానికి సత్వరమైన చర్యలు చేపట్టాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. వేసవి సెలవులు ముగిసి పాఠశాలలు తిరిగి ప్రారంభించడానికి ముందే అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన మరమ్మత్తుల పనులన్నీ పూర్తి కావాలనిఅధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, ఆర్డీవోలు మధు, దామోదర్ రావు, ఎన్నికల సూపర్డెంట్ దార ప్రసాద్, ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ రంగప్రసాద్, నోడల్ ఆఫీసర్లు, తాసిల్దారులు, ఎంపీడీవోలు సంబంధిత అధికారులు తదితరు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ గా ప్రేమేందర్ రెడ్డి ని గెలిపించండి

–గెలుపే లక్షంగా బిజెపి, టీడీపీ నాయకుల ఉమ్మడి కార్యాచరణ.



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– నల్గొండ ,వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ని గెలిపించాలని బిజెపి, టిడిపి నాయకులు గ్రాడ్యుయేట్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.శనివారం పాల్వంచ వజ్ర హొటల్ లో బీజేపీ,టీడీపీ నాయకులు కలిసి సంయుక్తంగా పత్రికా విలేకరుల సమావేశాలు నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ దేశం కోసం, ధర్మం కోసం పనిచేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలో బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమిందర్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించడం ద్వారా శాసనమండలిలో నిరుద్యోగ సమస్యలపై పోరాడే అవకాశం లభిస్తుందని, నిరుద్యోగుల పక్షాన ప్రశ్నించే గొంతుకగా ఆయనకు ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం, నిరుద్యోగ భృతి ఇస్తానంటూ, ఉద్యోగ,ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తానంటూ మాయమాటలు చెప్పి, ఇచ్చిన హామీలను విస్మరించి నిరుద్యోగులను మోసం చేశారన్నారు. గ్రాడ్యుయేట్ ఓటర్లను మరోసారి మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ,కాని ఓటర్లు వాళ్లను నమ్మే పరిస్థితి కనిపించట్లేదని అన్నారు.నరేంద్ర మోడీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కొరకు లక్షల కోట్ల రూపాయల నిధులలను మంజూరు చేసిందన్నారు.తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు కల్యాణం లక్మీపతి మాట్లాడుతూ ప్రేమేందర్ రెడ్డి గెలుపు కొరకు బిజెపి, టిడిపి, నాయకులు సంయుక్తంగా, ఉమ్మడి కార్యాచరణ రూపొందించామని, క్షేత్రస్థాయిలో ప్రతి టిడిపి కార్యకర్త ,బీజేపీ నాయకులతో కలిసి ప్రేమేందర్ రెడ్డి గెలుపు కొరకు కృషి చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ ఖమ్మం పార్లమెంట్ నాయకులు వడ్లపూడి పూర్ణ చందర్ రావు, టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం అధిబాబు, ఖమ్మం పార్లమెంట్ అధికార ప్రతినిధి కత్తి శ్రీనివాసరావు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలచెర్వు శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు రపాక రమేష్, బీజేపీ నాయకులు భూక్య రవి నాయక్, కటికల రంజిత్, గంగపురి దుర్గాప్రసాద్, వల్లపు మురళి, వంశీ , టీడీపీ నాయకులు వై అప్పారావు, నాగేశ్వరరావు, నరేష్, చంద్ర రవి, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# కలిసి పనిచేద్దాం.... సమస్యలు పరిష్కరించుకుందాం.



వరి పంట సేద్యం పెరిగి ధాన్యం దిగుబడి ఎక్కువ అయినందున కొత్తగూడెం ఏరియాలో బాయిల్డ్ రైస్ మిల్ నిర్మాణం కొరకు స్థల సేకరణకు చర్యలు తీసుకోవాలని, వేసవి ఎండల తీవ్రత ఉన్నందున మంచినీటి కొరత లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.ఎండల తీవ్రత ఉన్నందున ప్రజలు వడదెబ్బకు గురిఅయ్యే అవకాశం ఉన్నందున వడదెబ్బతగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని గ్రామీణ వైద్య శాఖను కోరారు. వచ్చేది వర్షాకాలం సీజన్ అయినందున గ్రామ పంచాయతీలలో పారిశుద్య పనులపై ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని జిల్లా పంచాయతీ శాఖ వారిని, అదేవిధంగా జూన్ నెలలో పాఠశాలలు పున:ప్రారంభ సమయములోనే విధ్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫాం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని విధ్యాశాఖను కోరారు.అనంతరం ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ జిల్లా పరిషత్ సమావేశానికి అధికారుల హాజరు తక్కువగా ఉందని, 55 శాఖల అధికారుల్లో 12 శాఖలకు చెందిన అధికారులు హాజరుకాక పోవడం బాధాకరం అన్నారు. ఉద్యోగులు చిత్తశుద్ధితో పనిచేయాలని, ప్రజా సేవ చేయాలనే తపన ఉండాలని, పై స్థాయి ఉద్యోగుల పనితీరు ఆదర్శంగా ఉన్ననాడే క్రిందిస్థాయి వ్యవస్థ చక్కబడుతుందన్నారు. వ్యవస్థలో లోపాలు చక్కబడితే తప్ప పరిస్థితులు మారదని, అందుకు అంతా నిబద్ధతో పనిచేయాలని సూచించారు. ఇటీవల గాలిదుమారానికి రెండు రోజుల పాటు విద్యుత్లో తీవ్ర అంతరాయం ఏర్పడిందని, సమన్వయ లోపం వల్ల పునరుద్ధరణకు మరింత ఎక్కువ సమయం పట్టిందన్నారు. వైద్యకళాశాల, జిల్లా ఆస్పత్రి, మాత శిశు కేంద్రం ఉన్నప్పుటికీ ప్రజలకు మెదగైన వైద్యం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యసిబ్బందిలో జవాబుదారీ తనం లోపించిందనీ, ఇది చాలా ప్రమాదకరం అన్నారు. ఏజన్సీ ప్రాంతంలో అధికశాతం గిరిజనులు, పేదలు నివశిస్తుంటారని, కార్పోరేట్ స్థాయి వైద్యం చేయించుకోలేనివారు ప్రభుత్వాస్పత్రులను ఆశ్రయిస్తే గ్యారంటీ లేకుండా పోతుందిన్నారు. సిబ్బంది కొరతను అధిగమించి మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందించాలని సూచించారు. వానా కాలం సంభవిస్తున్నందున మంచినీటి ట్యాంకులను శుభ్రం చేయాలని, వాస్తవానికి మూడు మాసాలకు ఓసారి శుభ్రం చేయాల్సిన మంచినీటి ట్యాంకులను నెలలు తరబడి పట్టించుకోవడం లేదని, ఇలా అయితే ప్రజల ఆరోగ్యాలు క్షీణిస్తాయని చెప్పారు. మురుగు కాలువలను సైతం ఇప్పటినుంచే క్రమపద్ధతిలో శుభ్రం చేయాలని, లేదంటే వర్షాలు పడితే పరిస్థితి అదుపుతప్పి దోమలకు నిలయాలుగా మారే ప్రమాదం ఉందని చెప్పారు. విద్యావ్యవస్థలో పై స్థాయి నుండే లోపాలు ఉన్నాయని, వాటిని క్రమంగా సవరించుకుంటే నాణ్యమైన విద్య అందే పరిస్థితిలేదని, బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు వేరేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. విద్యాధికారులు సబ్జెక్టులవారిగా దివ్యసమావేశాలు ఏర్పాటు ఆయా ఉపాధ్యాయులను ప్రశ్నించాలని, ఫలితాల శాతం తగ్గుముఖం పట్టడానికి గల కారణాలు విశ్లేశించి తగు జాగ్రత్తలు తీసుకున్ననాడే విద్యావ్యవస్థలోమార్పులు మొదలువుతాయని చెప్పారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతున్నందున రైతులు వికిలీ విత్తనాల వల్ల నష్టపోకుండా వ్యవసాయాధికారులు జరిగర్తలు తీసుకోవాలని, భూసార పరీక్షలు నిర్వహించి ఏ నెలలో ఏఏ వంటలు చేస్తే అధిక దిగుబడులు వస్తాయో రైతులకు తెలపాలని చెప్పారు. అన్ని శాఖల్లో సమన్వయం లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని, ఇది చక్కబడిన నాడు సమూలమైన మార్పు వస్తుందన్నారు. తాను జిల్లా కేంద్రంలో ఉంటున్నందన అన్ని ప్రాంతాల సమస్యలపై ప్రజలు వచ్చి కలుస్తుంటాడని అందుకే జిల్లా నలుమూల సమస్యలు కూడా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని, ఏవైనా సమస్యలు ఉంటే అధికారులు తన దృష్టికి తీసుకొస్తే నేరుగా ప్రభుత్వానికి విన్నవించి పరిష్కరించేందకు కృషి చేయనున్నట్లు తెలిపారు. భద్రాచలం, పాల్వంచ, కొత్తగూడె ప్రభుత్వాస్పత్రుల్లో మరికొన్ని డయాల్సిస్ యూనిట్ల కోసం శుక్రవారం రాత్రి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో హైదరాబాద్లో మాట్లాడి వినతి పత్రం అందజేసినట్లు చెప్పారు. ఎన్నో ఏళ్లపాటు ఈ భవనంలోనే జిల్లా పరిషత్ సమావేశాలు జరుగుతున్నాయని, స్థలం సరిపోక చాలా మంది బయటే కూర్చోవాల్సి వస్తోందని, అధునాత హంగులతో సరికొత్త జిల్లా ప్రజాపరిషత్ సమావేశ మందిరాన్ని నిర్మించుకుందామని చెప్పారు. అనంతరం పలువురు ప్రజాప్రతినిధులు తమకు నాలుగు మాసాలుగా గౌరవ వేతనాలు రావడం లేదని, మరి కొద్ది రోజుల్లో తన పదవీ కాలం ముగియనుందని ఎంఎల్సీ దృష్టికి తీసుకెళ్లారు. దానిపై సానుకూలంగా స్పందించిన ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు చెప్పారు. అనంతరం ఉపాధ్యాయ నియోజకవర్గ శాసన మండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ, సాధారణంగా కమిటీలలో విధ్యా, వైద్య, ఉపాధి , వ్యవసాయం ఈ నాలుగు అంశాలే ప్రాధాన్యత వహిస్తాయని అన్నారు. ఉపాధ్యాయులు ఎంతమంది ఉన్నారు? ఎంతమందిని భర్తీ చేయాలి? నర్సులు ఎంతమంది ఉన్నారు? ఎంతమందిని భర్తీ చేయాలి? వంటి నివేదికలు ఏశాఖ వారెనా సాధారణంగా తయారు చేసుకొని ఇటువంటి సమావేశములకు తీసుకు రావలసిన అవసరము ఉందన్నారు. డి.యం.హెచ్.ఒ. విస్తుత పరిధిలో పనిచేయవలసిన అవసరం ఉందని సగానికి పైగా పి.హెచ్.సి.లు 24 గంటలు పని చేస్తునాయని అంటారు. ఇది నిజంగా జరుగుతుందా అని ప్రశ్నించారు. ప్రజలలో చైతన్యం రావాలని ఉద్యోగులు ప్రణాళిక బద్దంగా పనిచేయాలని అన్నారు.ఈ సమావేశంలో డిసిఎంఎస్ చైర్మన్ కొత్యాల శ్రీనివాస్, సిఇఓ ప్రసూన రాణి, డిప్యూటీ సిఇజ్, చంద్రశేఖర్ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం..

**-తెలంగాణ ఉద్యమ నేత ముళ్ళపూడి**



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) -ప్రజా సమస్యలు పరిష్కారం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని తెలంగాణ ఉద్యమ నేత, మండల కాంగ్రెస్ నాయకులు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు పోలీస్ లాఠి లకు ఎదురోడ్డి రక్తమోడ్చిన ఉద్యమ నాయకులకు సముచిత స్థానం కల్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు ప్రస్తుత రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగిలేటి శ్రీనివాసరెడ్డి తోపాటు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ క్రమంలోనే పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అనుచరుడిగా ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజల మన్ననలు పొందుతూ పార్టీ ప్రతిష్టకు తోడ్పడుతూ ఎటువంటి పదవులను ఆశించకుండా పార్టీ అధిష్ఠానం సూచనే శిరోధార్యంగా ముందుకు సాగుతున్న ముళ్ళపూడి సేవలను పార్టీ అధిష్ఠానం గుర్తించి సముచిత స్థానం కల్పించాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. అతి సామాన్యమైన పేద రైతు కుటుంబంలో నుండి వచ్చిన ముళ్ళపూడి వెంకటేశ్వరరావు పార్టీ ఉద్యమంలో చురుకైన వ్యక్తిగా అప్పటి నాయకత్వానికి అండగా అన్న,పానీయాలు మరిచి తెరాస పార్టీ జెండాను కాపాడుకుంటూ తెలంగాణ ఉద్యమం ఎక్కడ జరిగిన అక్కడ ఉండి ఉద్యమంలో చురుకైన వ్యక్తిగా నిలిచారు. తెలంగాణ ఆశయాలను సాధించడం కోసం కఠినమైన దీక్షలను నిర్వహించి ఉద్యమ పోరాటాలకు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉద్యమకారులతోపాటు జై తెలంగాణ జై జై తెలంగాణ అంటూ నినాదాలు చేస్తూ ఉద్యమానికి ఊపిరి పోశారు. మండలంలో స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చేసిన అనేక ప్రజా సేవ కార్యక్రమాల్లో పాలు పంచుకున్నారు. అటువంటి ముళ్ళపూడి వెంకటేశ్వరరావును కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి ఉన్నతమైన స్థానాన్ని కల్పించి ఉద్యమానికి నిలువుటద్దం గా నిలిచిన ఉద్యమ నాయకులను సముచిత స్థానాన్ని కల్పించి ఉన్నతమైన పదవులను అందించి కాంగ్రెస్ పార్టీ ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వ నిజాయతీని నిరూపించుకోవాలని మండల ముళ్లపూడి అభిమానులు, యాదవ సంఘం నాయకులు ఆకాంక్షిస్తున్నారు.

# మున్నూరు కాపు సంఘం కుటుంబ సభ్యులు ఏక తాటిపై నిలవాలి

**-సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేవన్న పటేల్..**



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) – మున్నూరు కాపు సంఘం కుటుంబ సభ్యులు ఏకతాటిపై నిలిచి సంఘం పటిష్టతకు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కొండ దేవన్న పటేల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘం కార్యాలయంలో మండల అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ అధ్యక్షతన మండల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర నాయకులు దేవన్న పటేల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారి మున్నూరు సంఘం కార్పొరేషన్ ఏర్పాటు చేయటం హర్షనీయమని అన్నారు. ఈ క్రమంలోనే రానున్న ఎన్నికలలో మున్నూరు కాపు సభ్యులు కూడా రాజకీయాలలో రాణించాలని పిలుపునిచ్చారు. రాజకీయాలలో భాగస్వామ్య వహించి ప్రజా సేవలో ప్రథమ స్థానం పొందాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు ప్రకాశరావు, చిన్న శెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, చిన్న శెట్టి చిట్టిబాబు, మురహరి నాగరాజు,చిన్నశెట్టి రమేష్, చిన్న శెట్టి శశి, గోపి, ప్రసాద్, సింగంశెట్టి వెంకటేశ్వరరావు, అప్పారావు, కుప్పలా విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# ధూప దీప నివేదన అర్చక సంఘ జిల్లా అధ్యక్షులుగా ఆంజని కుమార్ శర్మ..

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ధూప దీప నివేదన అర్చక సంఘం అధ్యక్షులుగా అన్నపురెడ్డిపల్లి మండలానికి చెందిన కలిసిపూడి వెంకట దుర్గా అంజిని కుమార్ శర్మను ఏకగ్రీవంగా నియమించారు. శనివారం పాల్వంచ మండలం జగన్నాథపురం గ్రామంలోని పెద్దమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలోని ఫంక్షన్ హాల్ లో జిల్లా ధూప దీప నివేదన అర్చక సంఘం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా నియమించుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా అంజని కుమార్ శర్మ,, ప్రధాన కార్యదర్శిగా పురాణం కిరణ్ కుమార్ శర్మ, కోశాధికారిగా కౌశ ప్రసాద్ శాస్త్రి ని నియమించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ సంఘ సభ్యులకు చేసిన సేవలను గుర్తించి జిల్లాకు రెండవసారి అధ్యక్షులుగా నియమించినందుకు కార్యవర్గ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అర్చక సంఘ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని, సంఘం సభ్యులకు అన్నివేళలా అందుబాటులో ఉంటానన్నారు. నూతన కార్యవర్గాన్ని సభ్యులు సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు..

**-శివాలయం నుండి అమ్మవారి ఊరేగింపు..**

**-భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్న ఆర్యవైశ్యులు..**

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండల కేంద్రంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు ఆర్యవైశ్యులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి మాత విగ్రహాన్ని శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయం నుండి ఊరేగింపుగా శ్రీ విఘ్నేశ్వర వాసవి కళ్యాణ మండపం వద్దకు తీసుకువచ్చారు. అనంతరం మండపంలో శివాలయ అర్చకులు సాయి శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, లలిత సహస్రనామాలు నిర్వహించి వాసవి మాత జయంతి ప్రత్యేకతను మహిళలకు వివరించి అమ్మవారి తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.అనంతరం ఆర్యవైశ్యులు అన్న ప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యుల మండల అధ్యక్షులు దోసపాటి శంకర్రావు, ఆర్యవైశ్య సంఘం పెద్దలు వనమా గాంధీ, జంగాల శ్రీనివాసరావు, దోసపాటి రాంబాబు, వనమా శ్రీనివాసరావు, కొత్తగుండ్ల సీతారాములు, కంచర్ల శేషగిరిరావు, వనమా వెంకటేష్ బాబు, గొళ్ళ పుల్లారావు, జంగాల వంశీకృష్ణ, జంగాల రాకేష్, గుండాల సునీల్ కుమార్, వేముల నగేష్, దారా ప్రదీప్, ప్రవీణ్, చిట్లూరి నారాయణ గుప్త, పసుమర్తి ప్రభాకర్ రావు, కోదుమూరి మోహన్రావు, కొత్తగుండ్ల సత్యనారాయణ, వేముల రాకేష్, వక్కలగడ్డ నగేష్, ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలు గోళ్ళ రేణుక, జంగాల సువర్ణ లక్ష్మి, వనమా భారతి, రజిని, గోళ్ళ సంగీత, తదితరులు, పాల్గొన్నారు.



# భద్రాచలం అదనపు పౌర సంబంధాల అధికారిగా వెంకటరమణ

భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్) - అదనపు పౌర సంబంధాల అధికారిగా భద్రాచలంలో జి. వెంకటరమణ ను పూర్తి బాధ్యతలు నిర్వహించాలని హైదరాబాదు సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ శనివారం ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా పౌర సంబంధాల అధికారి శీలం శ్రీనివాస్ ఒక ప్రకటనలో వెల్లడించారు.ఈ క్రమంలో భాగంగా జి. వెంకటరమణ శనివారం ఐటీడీఏలో పూర్తి బాధ్యతలు స్వీకరించారని ఆయన పేర్కొన్నారు.1991 వ సంవత్సరంలో జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం ఆదిలాబాద్ లో తన ఉద్యోగ ప్రస్థానం ప్రారంభమైనదని, 1999వ సంవత్సరంలో ఐటిడిఏ ఉట్నూరు లోని సహాయ ప్రాజెక్టు అధికారి (ప్రచారం) కార్యాలయంలో ప్రచార సహాయకులుగా బదిలీపై వెళ్లి 2013 వ సంవత్సరంలో అదనపు పౌర సంబంధాల అధికారి కార్యాలయం భద్రాచలంకు బదిలీపై వచ్చి, 2016 అక్టోబర్ 11 న కొత్త జిల్లాలు ఏర్పడినప్పుడు ఆర్డర్ టు సర్వేపై నూతనంగా ఏర్పడిన నిర్మల్ జిల్లాకు వెళ్లి విధులు నిర్వహిస్తూ, ఏపీఎస్, ఏపీఆర్ఓగా పదోన్నతి పై వనపర్తి జిల్లాకు వెళ్లడం జరిగిందని, సంవత్సరం మీద ఆరు నెలలు పని చేసిన తర్వాత ఓడీపై అదనపు పౌర సంబంధాల అధికారి కార్యాలయం భద్రాచలంలో విధులు నిర్వహించి, అదనపు పౌర సంబంధాల అధికారిగా పదోన్నతి పై 2021 ఫిబ్రవరిలో సిరిసిల్ల జిల్లాకు వెళ్లి విధులు నిర్వహించి, తిరిగి ఓడీపై అదనపు పౌర సంబంధాల అధికారి కార్యాలయం భద్రాచలం కు రావడం జరిగిందని, ఇప్పుడు పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు తీసుకొని విధులు నిర్వహిస్తాడని ఆయన తెలిపారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల కో-ఆర్డినేటర్ గా నాగా సీతారాములు నియామకం



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్) ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ఎన్నికల కమిటీ పావులు కదుపుతుంది. ఇందులో భాగంగా ఎన్నికల కమిటీ కన్వీనర్ కపిలవాయి దిలీప్ కుమార్ బృందం 18మందిని కో-ఆర్డినేటర్ లుగా నియమించారు. భద్రాద్రి జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల కమిటీ కో-ఆర్డినేటర్ గా టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములును నియమిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికలు ఏవైనా, అభ్యర్థి ఎవరైనా వారి గెలుపు కోసం అధిష్ఠానం ఇచ్చిన భాధ్యతలు నిర్వహిస్తానని తనపై నమ్మకంతో భద్రాద్రి జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల కమిటీ కోఆర్డినేటర్ ఇచ్చిన భాధ్యత నిర్వహించి కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను గెలిపిస్తాననే ధీమా వ్యక్తం చేశారు.

# వైభవంగా శ్రీ బాలాజీ కళ్యాణం..



అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్.)- మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం బాలాజీ కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి స్వామివారికి సుప్రభాత సేవ, అభిషేకం, పుష్పార్చన, అష్టోత్తరం, గోత్రనామార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రతాపురం ప్రసాదాచార్యులు శ్రీదేవి భూదేవితో బాలాజీ వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని సంప్రదాయ రీతిలో, మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలతో జరిపించారు. స్వామివారి కళ్యాణం తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# తూనికల, కొలతల వినియోగదారులకు హక్కుల పైన అవగాహన కల్పించాలి

**-ఈనెల 20 ప్రపంచ తూనికలు, కొలతల దినోత్సవం**

**- తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమైఖ్య (క్యాక్టో) చైర్మన్ శంకర్ లాల్ చౌరస్య**






ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-మన నిత్య జీవితంలో తూనికలు కొలతలు అనేవి ముడిపడి ఉన్నాయని, కొలతల శాస్త్రం పైన ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాల్సిన అవసరము ప్రభుత్వానికి ఎంతైనా ఉన్నని తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమైఖ్య (క్యాక్టొ) అధ్యక్షులు శంకర్ లాల్ చౌరస్య అన్నారు. మే 20 తూనికలు, కొలతలపై అవగాహన దినం సందర్భంగా సూర్య ప్రతినిధితో చౌరస్య మాట్లాడారు. వినియోగదారులుగా మనము ఏ వస్తువు కొన్న వాటికి తూనికలు కొలతలతో సంబంధం ఉంది అదే విధంగా నాణ్యత ప్రమాణాలు, దాంతోపాటు సైన్స్ కూడా ముడిపడి ఉంది పర్యావరణపరంగా, భౌగోళికపరంగా, ఆర్థికపరంగా, మెరుగైన సమాజం కోసం కొలతల శాస్త్రం ఎంతో ప్రయోజనం చేకూర్చనుంది, గతంలో తూనికల కోసం తులం, సేరు, అర్ధ సేరు లాగా కొలిచేవాళ్ళు, తక్కెళ్ళు, గిద్దెలు, వాడేవాళ్లు, రాను రాను గ్రాములు కిలో గ్రాములు క్వింటాళ్లు, టన్నులు డిజిటలైజేషన్లో క్రయవిక్రయాలు జరుగుతున్నాయి. అదేవిధంగా ద్రవపదార్థాలను లీటర్ల రూపంలో నూనెలు కానివ్వండి, డీజిల్, పెట్రోల్, లాంటి వాటిని లీటర్ల రూపంలో మనం కొనుగోలు చేసుకున్నాము. అదేవిధంగా వస్త్రాలు మీటర్లలో, భూములు గజాలలో, ఫీట్లలో ఎకరాలలో లావాదేవీలు జరుగుతున్నాయి. వాటర్ మీటర్లు ఎలక్ట్రిసిటీ మీటర్లు, వాహనాలలో స్పీడామీటర్లు, అదేవిధంగా వైద్యశాస్త్రంలో ధర్మ మీటర్లు, బిపి ఆపరేటర్లు, అనేక పరికరాలలో నాణ్యత ప్రమాణాలను పెంపొందించడం కోసం ఈ శాస్త్రం ఎంతగానో తోడ్పడుతుంది. వాతావరణం లో మార్పులు వర్షపాతం నమోదు చేయడంలో వీచే గాలులు లాంటి వాటిని కొలిచే సాధనాలు ఇంతగానో తోడ్పడుతున్నాయి. 1875 సంవత్సరంలో మే 20 వ తేదీన మూసుకో యూనిస్కో గవర్నరింగ్ బాడీ మొదటి సారిగా ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఆఫ్ వెయిట్స్ అండ్ మెజర్స్ అనే సమస్త సంయుక్తంగా సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో ప్రపంచంలోని 100 దేశాలు పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో వస్తువుల సేవలు, నాణ్యత ప్రమాణాలు, ఆర్థిక స్థిరతత్వాన్ని ప్రధాన భూమికగా అన్ని పక్షాలకు న్యాయం చేకూర్చడానికి తోడ్పడే విధంగా సమావేశం జరిగింది. మన దేశం విషయానికి వస్తే తూనికల కొలతల శాఖ ఆహార పౌరసరఫరాల వినియోగదారుల వ్యవహారాల శాఖ ఆధీనంలో ఉంటుంది. గ్లోబలైజేషన్ తర్వాత విదేశీ ఎగుమతులు, దిగుమతులు పెరగడం ఈ కామర్స్ ఆన్లైన్ కొనుగోలు విక్రయాలు జరుగుతున్న దృశ్య 2009 నుండి 2023 వ సంవత్సరం వరకు చట్టంలో మార్పులు చేర్పులు చేయడం జరిగింది .అందులో భాగంగా ప్యాకింగ్ చేసినటువంటి వస్తువులు వాటి లేబుల్స్ పైన తయారుచేసినటువంటి వారి వివరాలు, విదేశాల నుండి దిగుమతి చేసుకున్నట్లయితే దిగుమతి చేసుకున్న వారి వివరాలు, ప్యాకింగ్ చేసినటువంటి వారి వివరాలు, చిరునామా తప్పనిసరిగా ఉండాలి. ఎప్పటినుండి ఎప్పటి వరకు ఉంటుంది, డేట్ ఆఫ్ మ్యానుఫ్యాక్చరింగ్, డేట్ అఫ్ ఎక్స్పైరీ, బ్యాచ్ నెంబర్ మాక్సిమం రిటైల్ ప్రైస్ వెయిట్స్ ఆర్ మెజర్స్, కస్టమర్ కేర్ నెంబర్ ఈమెయిల్ అడ్రస్ క్యూఆర్ కోడ్ లో ఈ వివరాలన్నీ ఉండాలి. వినియోగదారుడు కొనుగోలు చేసే ముందు ఈ వివరాలన్నీ తెలుసుకోవడం వల్ల సురక్షితంగా ఉండగలడు. 2011 విదేశాల నుండి దిగుమతి చేసుకొని ప్యాకింగ్ చేసి మార్కెటింగ్ వాటిపై అనేక రూల్స్ రూపొందించబడ్డాయి ప్యాకింగ్ కమోడిటీస్ యాక్ట్ 18/36 రూల్ 6 ప్రకారం అనేక వస్తువులకు విక్రయించే సంస్థలకు నోటీసులు పంపించడం జరిగింది. వెయిట్ అండ్ మెజర్మెంట్స్ యాక్ట్ సెక్షన్ 19,22,23, 24 రూల్స్‌ను అతిక్రమించిన వ్యాపార సంస్థలకు నోటీసులు పంపించి కాంపౌండింగ్ వసూలు చేయడం జరిగింది. అయినప్పటికీ పూర్తిస్థాయిలో వినియోగదారులకు సరియైన న్యాయం జరగడం లేదు. తూనికల్లో కొలతల్లో మోసాలు సరియైన ప్యాకింగ్ లేని వస్తువుల1 విక్రయాలు, పెట్రోల్ బంకులలో కొలతలలో మోసాలు, షాపింగ్ మాల్స్ లలో, జ్యువలరీ షాపులలో, ఐఎస్ఐ మార్క్ హాల్. మార్క్ లాంటి చట్టాలు పూర్తిస్థాయిలో అమలు జరపడం లేదు. కొన్ని రాష్ట్రాలలో పూర్తిస్థాయి తూనికల, కొలతల శాఖలో సిబ్బంది లేకపోవడం వినియోగదారులకు హక్కుల పైన అవగాహన కల్పించకపోవడం, అదే విధంగా వ్యాపారస్తులకు కూడా పూర్తి చట్టాలపై అవగాహన కల్పించడం లేదు. వినియోగదారులకు వినియోగదారుల సంఘాలను చైతన్యపచ్చుటకు చైతన్య కార్యక్రమాలు చేపట్టకపోవడం వలన చట్టాలన్నీ కార్యాలయాలలోని కంప్యూటర్లలో బందీ అయిపోయి వినియోగదారులకు ప్రయోజనం చేకూర్చలేకపోతున్నాయి. ఇకనైనా ప్రభుత్వాలు, ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు మే 20 తూనికల కొలతల దినం అంటూ ఒకటి ఉంది అనే విషయాన్ని ఆ ఒక్క రోజైనా ప్రజలకు తెలియపరచవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## మండలంలో ముమ్మరంగా అమ్మ ఆదర్శ పాఠశాలల మరమ్మత్తు పనులు





ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- ఇల్లందు మండలంలోని 51 అమ్మ ఆదర్శ పాఠశాలల టాయిలెట్లు, ఇతర మరమ్మత్తు పనులు ముమ్మరంగా జరుగుతున్నట్లుఇల్లందు మండల విద్యాశాఖ అధికారి పిల్లి శ్రీనివాసరావు తెలిపారు. ఇందులో భాగంగానే శనివారం ఇల్లందు మండలంలోని 51 అమ్మ ఆదర్శపాఠశాలల టాయిలెట్లు ఇతర మరమ్మత్తు పనుల పై కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సిఆర్ పి లతో ఇల్లందు మండల విద్యాధికారి పిల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. మొత్తం 51 పాఠశాలలలో పనులు జరుగుతున్నట్లు తెలిపారు. ఈ నెల చివరి నాటికి అన్ని పాఠశాలల పనులు పూర్తి చేయించి పాఠశాలలు ప్రారంభించే సమయానికి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని అయన సూచించారు. అన్ని పాఠశాలలకు అవసరమగు నిధులలో కొంత ఇప్పటికే సమకూర్చబడి నందున ఆ నిధులతో పనులు సత్వరమే పూర్తి చేయించాలని అన్నారు. మెయిన్ రోడ్ కాంప్లెక్స్ పరిధిలో 11, జెబియస్ పరిధిలో 8 , 21 పిట్ స్కూల్ పరిధిలో 6, సుభాష్ నగర్ పరిధిలో 7, చల్లసముద్రం పరిధిలో 07,కొమరారం కాంప్లెక్స్ పరిధిలో 06, బాలికల పాఠశాల ఇల్లందు పరిధిలో 06 పాఠశాలలలో ఈ మరమ్మత్తుల పనులు కొనసాగుతున్నాయని, ఈ నెల చివరి వరకు పనులన్నీ పూర్తి చేయించేలా చూడాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులను సిఆర్పి లను కోరారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు టివిఆర్ యన్ స్వామి , యాదమ్మ, సుధాకర్ , ఉమాశంకర్ , సిఆర్ పిలు రవి, వీరన్న , రాందాస్ మరియు మండల కోఆర్డినేటర్ సురేష్ పాల్గొన్నారు.



## ఘనంగా వాసవి మాత జన్మదిన వేడుకలు

**-ఆర్యవైశ్యులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు..**



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) - శ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జన్మదిన వేడుకలు మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని సామూహిక కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం దమ్మపేట నుండి మందలపల్లి వరకు ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, స్థానిక కాంగ్రెస్ నాయకులు కక్కిరాల రమేష్, దారా శ్రీనివాసరావు (రైస్ మిల్ ) దారా శ్రీను (ఫ్యాన్సీ షాప్ ) బవిరిశెట్టి శ్యామ్, సమయవంతుల రాజేష్ (ఎరువుల దుకాణం ) ప్రసాద్, పరిటాల రాము, కాంట్రాక్టర్ సుబ్బారావు, దారా నాగ రాంబాబు, ముక్కు మనోజ్, కక్కిరాల శివకృష్ణ, ముత్తా పుల్లారావు, గాదంశెట్టి వెంకటేశ్వరరావు, పోశయ్య, దారా వెంకటేశ్వరరావు (ఎల్ఐసి) దారా ప్రసాద్ (డిపి) తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో పూరి ఇళ్ళు దగ్ధం

**-రూ 5 లక్షలు ఆస్తి నష్టం**



చంద్రుగొండ. సూర్య (మేజర్ న్యూస్)-ప్రమాదవశాత్తు పూరి ఇంటికి విద్యుత్ షాక్ తగిలి ఇల్లు దగ్ధమైన ఘటన మండల పరిధిలో జరిగింది . వివరాల్లోకి వెళితే.. చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామపంచాయతీ మహమ్మద్ నగర్ గ్రామానికి చెందిన యస్ కే బడే సాహెబ్ (జోకర్) కు చెందిన పూరి గుడిసెకు శనివారం తెల్లవారుజామున షార్ట్ సర్క్యూట్ కావడంతో నిప్పు అంటుకుంది. తెల్లవారుజామున కావడంతో అందరూ నిద్రమత్తులో ఉన్నారు. చుట్టుపక్కల వారు అగ్నికిలలు చూసి కేకలు వేయడంతో మత్తులో ఉన్న వారు ఒక్కసారిగా తేరుకొని కట్టుబట్టలతో బయటికి పరుగులు తీశారు. అప్పటికే అగ్నికీలలు ఇళ్ళు మొత్తం వ్యాపించడంతో ఇల్లు పూర్తిగా దగ్ధం అయింది. దీంతో ఇంట్లో ఉన్న సామాగ్రి, వస్తువులు, డబ్బులు, బంగారం, వెండి, పూర్తిగా దగ్ధమయ్యాయి. దీంతో కట్టుబట్టలతో బాధితులు నిరాశ్రయులయ్యారు. ఈ ప్రమాదంలో సుమారు రూ 5 లక్షల ఆస్తి నష్టం సంభవించినట్లు బాధితుడు పేర్కొన్నాడు. రెక్కల కష్టంతో కూలి పనులు చేస్తూ జీవనం సాగించే తమకు అగ్నిప్రమాదంతో తీవ్ర నష్టం వాటిల్లిందని ప్రభుత్వమే తమను ఆదుకోవాలని బాధితుడు వేడుకుంటున్నాడు.



# కొట్లాడే గొంతుకకు అండగా నిలవండి

- పట్టబద్రుల ఎన్నికల్లో రాకేష్ రెడ్డి కి మొదటి(1) ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి
- ఎం.ఎల్.సి,పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతా మదు



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

పట్టబద్రుల ఎన్నికలలో కొట్లాడే గొంతుకకు అండగ నిలవాలని,త్వరలో జరగనున్న పట్టబద్రుల ఎన్నికలలో రాకేష్ రెడ్డికి వేసి మొదటి ప్రాదాన్యత ఓటు వేసి అత్యదిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఎం.ఎల్.సి,పార్టీ జిల్లా అద్యక్షుడు తాతా మదు సూదన్ రావు. శనివారం నియోజకవర్గ ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలోజిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ,ఎమ్మెల్సీ తాత మధు, ఖమర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టబద్రుల ఉప ఎన్నిక సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి బ్యాలెట్ పేపర్ లోని మూడో నెంబర్ క్రమ సంఖ్యలో మొదటి(1) ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని , గ్రామాల్లో బిఆర్ఎస్ నాయకులు ప్రతి ఒక్క పట్టభద్రున్ని కలుసుకుని ఓట్లను అభ్యర్థించాలని, బూత్ కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. శాసనమండలిలో పట్టబద్రుల ఆత్మ గౌరవాన్ని పెంచే విధంగా పనిచేయగల సామర్థ్యం ఉన్న రాకేష్ రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు మరణం పట్ల మౌనం పాటించి సంతాపం తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్,కొత్తూరు ఉమా మహేశ్వరరావు, దుగ్గిదేవర, శీలపురెడ్డి హరికృష్ణా రెడ్డి, పెద్దిరెడ్డి పురుషోత్తం,రఫీ, రమేష్, వినుకొండ వెంకటేశ్వరరావు, కృష్ణారావు,బెల్లంకొండ రాము, మరికంటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో పడకేసిన పాలన!

**పంచాయతీలకు నిధులు లేవు.. నెలల తరబడి సిబ్బందికి జీతాలు చెల్లించని వైనం**




కామేపల్లి సూర్య మేజర్ న్యూస్ ఆర్థిక సంఘం నిధులకు మంగళం పల్లెలకు ప్రభుత్వం మొండిచేయి.. భారంగా తాగునీటి నిర్వహణ సిబ్బందికి జీతాలివ్వలేని దుస్థితి.. అప్పు తెచ్చి పనులు చేస్తున్న పీఎస్‌లు దీంతో గ్రామపంచాయతీ అభివృద్ధి పనులు పడకేశాయి. కనీసం పారిశుద్ధ్య సిబ్బందికి కొన్ని నెలలుగా వేతనాలు ఇవ్వలేని దుస్థితికి పంచాయతీలు చేరాయి. వేతనాలు అందక చిన్న ఉద్యోగులు అలమటిస్తున్నారు. ఒకవైపు పాలకవర్గాలు లేక, ఇంకోవైపు నిధులు లేక పంచాయతీలు సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయి. గతంలో ప్రభుత్వం నెలకు రూ.230 కోట్ల చొప్పున పంచాయతీలకు నిధులు విడుదల చేసేది. గ్రామ పంచాయతీలను దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దాలని, నూతన పంచాయతీరాజ్ చట్టం తీసుకొచ్చి, ప్రతి గ్రామానికి ఒక పంచాయతీ కార్యదర్శిని నియమించింది ప్రభుత్వం.గ్రామానికి ట్రాక్టర్, చెత్తను సేకరించటం, డంపింగ్ షెడ్ నిర్మాణం చేపట్టారు. కేంద్ర నిధులతో సమానంగా నిధులను విడుదల చేయడంతో అనేక పంచాయతీలు జాతీయస్థాయి అవార్డు సాధించాయి. జనరల్ ఫండ్ నిధులను కరెంటు బిల్లులకు చెల్లించాలని ఉన్నతాధికారులు ఒత్తిడి తేవడంతో వాటికే ఆ నిధులు సరిపోతున్నాయని స్పెషల్ ఆఫీసర్లు, కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు ఇవ్వలేకపోతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి నిర్వహణ బాధ్యత పంచాయతీలదే అని ప్రభుత్వం చెప్పడంతో గత 2, 3 నెలలుగా పంచాయతీలు తాగునీటి కొరతను ఎదుర్కొంటున్నాయి. వాటి నిర్వహణ ఖర్చులకూ తమ జేబుల్లో నుంచి పెట్టాల్సి వస్తున్నదని కార్యదర్శులు వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయటం లేదని తెలిపారు.



**గుగులోతు నెహ్రూ**
**మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు కామేపల్లి**

గ్రామాల్లో సమస్యలు పరిష్కారంకాకపోతే తమకు మెమోలను జారీ చేస్తున్నారని, కానీ నిధుల గురించి మాత్రం పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీకి ఉన్న ట్రాక్టర్‌లో డీజిల్ పోయటానికీ డబ్బులు లేని దుస్థితి నెలకొన్నదని, గ్రామాల్లో చెత్త ఎత్తిపోయటానికి కష్టం అవుతున్నదని వెల్లడించారు. తమ పరిస్థితి కక్కలేక మింగలేక అన్నట్టు తయారైందని పేర్కొంటున్నారు.

## మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

**ఫిర్యాదులు స్వీకరణ - బాధ్యులపై చర్యలు**
**సీజన్ వ్యాధుల పట్ల ముందస్తు ఏర్పాట్లు.**
**పెనుబల్లి ఆసుపత్రిని తనిఖీ చేసిన డిసిహెచ్ ఎస్ డాక్టర్ వెంకటేశ్వర్లు**





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....** పెనుబల్లి మండల ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని రకాల వైద్య సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా కమ్యూనిటీ ఆస్పటల్ సూపర్డెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం డిసిహెచ్ ఎస్ డాక్టర్ వెంకటేశ్వర్లు పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి పరిశీలించారు. రానున్న కాలంలో సీజన్ వ్యాధులు తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలపై వైద్యులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆసుపత్రి సిబ్బంది, నిర్వహణపై ఫిర్యాదులు స్వీకరించి వివరణలు తీసుకుని నివేదికను ఉన్నతాధికారులకు పంపించి బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఆసుపత్రిలో ప్రస్తుతం అవసరమయ్యే మందులు, ఇతర వైద్య సదుపాయాలు ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకువెళ్లి సీజనల్ వ్యాధులు, ఇతర వ్యాధులకు అవసరమైన మందులు సరఫరా, వైద్య పరికరాలను, ల్యాబ్ పరికరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సహాయం అందించేందుకు వైద్యులతో వైద్య సిబ్బంది రివ్యూ సమావేశాలు నిర్వహించి వారికి నిర్దేశించిన లక్ష్యాలు చేరే విధంగా అన్ని విధాలుగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు. నూతన భవన నిర్మాణాన్ని పరిశీలించి నిర్మాణ పనులపై కాంట్రాక్టర్ తో చర్చించారు. అగ్రిమెంట్ ప్రకారం నూతన ఆసుపత్రి భవన నిర్మాణం పూర్తి చేసేందుకు నెల రోజులు గడువు ఉందని ప్రస్తుతం నిర్మాణం పూర్తయ్యేసరికి ఆరు నెలల సమయం పట్టే విధంగా ఉందని దీనిపై పై అధికారులకు వివరించి సాధ్యమైనంత త్వరగా భవనాన్ని పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ రమేష్, డాక్టర్ వరుణ్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాలీసెట్ - 2024 కు సర్వం సిద్ధం



**మధిర పాలిటెక్నిక్ కాలేజీ ఇన్చార్జి ప్రిన్సిపల్ మల్యాల రామస్వామి**

**మధిర, సూర్య మేజర్ న్యూస్:** తెలంగాణలో పాలీటెక్నిక్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన పాలీసెట్ - 2024 ఎంట్రన్స్ కు అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు మధిర ( ఖాజీపురం )పాలిటెక్నిక్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ మల్యాల రామస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంట్రన్స్ పరీక్షలకు టీవీఎం పాఠశాలను పరీక్షా కేంద్రంగా ఎంపిక చేసినట్లు వారు తెలియజేశారు పరీక్షా సమయం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ఉంటుందన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులందరూ ఒక గంట ముందుగా పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. ఎంట్రెన్స్ పరీక్షకు హాజరైయే విద్యార్థినీ, విద్యార్థులు తప్పనిసరిగా లేటెస్ట్ హాల్ టికెట్ డౌన్లోడ్ చేసి తీసుకుని రావాలని, ఫోటో ఐడెంటిటీ కొరకు ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకొని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధిర మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్, పాలీసెట్ ఎంట్రన్స్ పరిశీలకులు సురేందర్ పాల్గొన్నారు. పాలిసెట్ 2024 ఎంట్రన్స్ కొరకు మధిరలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు టీవీఎం, సిపిఎస్ లలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రామస్వామి తెలిపారు.

# లోక్‌సభ స్ఫూర్తితో ఎమ్మెల్సీ స్థానంపై బీజేపీ గురి

**- పట్టభద్రుల నియోజకవర్గం ఉప ఎన్నికలో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి.**

**- నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ దేవకి వాసుదేవరావు, కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు**



**మధిర, సూర్య మేజర్ న్యూస్:** వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం ఉప ఎన్నికపై బీజేపీ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించింది. విజయమే లక్ష్యంగా వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది. మండలిలో తమ బలం పెంచుకునేందుకు ఈ ఉప ఎన్నికల్లో గెలిచి సత్తా చాటాలని భావిస్తోంది. పట్టభద్రులను తమ వైపునకు తిప్పుకోవడానికి ప్రయత్నిస్తోంది. మండలిలో పట్టభద్రుల గళం వినిపించేందుకు బీజేపీని గెలిపించాలని కమలదళం ఓట్లు అభ్యర్థిస్తోంది. ఈ నేపథ్యంలో శనివారం స్థానిక బిజెపి కార్యాలయంలో మధిర నియోజకవర్గం కన్వీనర్ ఏలూరు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశానికి నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ దేవకి వాసుదేవరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27 తారీఖున జరిగేవరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో బీజేపీ అభ్యర్థిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గత ఎన్నికల్లో ఈ స్థానం నుంచి పోటీ చేసిన గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి మండలకి పంపించాలని కోరారు.కమలదండు ప్రేమేందర్ రెడ్డి విజయం కోసం అహర్నిశలు శ్రమిస్తోందన్నారు.ప్రేమేందర్ రెడ్డి విద్యార్థి దశ నుంచే ఒకే సిద్ధాంతానికి కట్టుబడి పని చేయడం, వివాద రహితుడిగా, ఈ మూడు ఉమ్మడి జిల్లాలకు సుపరిచితుడు కావడం, గత ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి చవిచూడటం తదితర అంశాలు ఈసారి కలిసొస్తాయని ఆశిస్తున్నట్లు తెలిపారు.ఉద్యోగ, ఉపాధ్యాయ, న్యాయవాదులు, మేధావులు, నిరుద్యోగ యువత బిజెపికి ఓటు వేసి పట్టభద్రుల ఎమ్మెల్సీగా గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ని మండలికి పంపించాలని కోరారు. కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలు రెండు ప్రజలను మోసం చేశాయని ఆరోపించారు. పది సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ ప్రజల అభివృద్ధికి ఎలాంటి సంక్షేమం చేయలేదని ప్రస్తుత ప్రభుత్వం కాంగ్రెస్ 200 రోజులు గడిచిన ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఏమి నెరవేర్చలేదని ఎద్దేవా చేశారు. మండలి పట్టభద్రుల సమస్యల గురించి గొంతు ఎత్తి ప్రశ్నించాలంటే బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా, మండల, పట్టణ నాయకులు పెరుమాళ్ళపల్లి విజయరాజు పాపట్ల రమేష్, చిలువేరు సాంబశివరావు, రావిశెట్టి నాగేశ్వరావు మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

# పాఠశాల పునః ప్రారంభం లోగా పనులు పూర్తి చేయాలి

### అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్



**ఖమ్మం, సూర్య బ్యూరో మే 18:** అమ్మ ఆదర్శ పాఠశాలల లలోక్రింద పాఠశాలల్లో అభివృద్ధి పనుల్లో వేగం పెంచి, పాఠశాలల పునః ప్రారంభం లోగా పూర్తిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. శనివారం నూతన కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో విద్యా శాఖ, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతిపై అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం క్రింద 753 పాఠశాలలు రూ. 2138.623 లక్షల వ్యయ అంచనాలతో చేపట్టినట్లు తెలిపారు. పనుల పూర్తికి గాను రూ. 518.5 లక్షలు అడ్వాన్స్ గా చెల్లించామన్నారు. ఇట్టి పాఠశాలల్లో 651 పాఠశాలల్లో పనులు గ్రౌండింగ్ చేసి, ఇప్పటికి 226 పాఠశాలల్లో పనులు పూర్తి చేశామన్నారు. 425 పాఠశాలల్లో పనులు పురోగతిలో ఉండగా, 102 పాఠశాలల్లో పనులు ఇంకనూ ప్రారంభించలేదని ఆయన అన్నారు. పురోగతిలో ఉన్న పాఠశాలల్లో పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా, ఇంకనూ పనులు ప్రారంభించని పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించి, పనులు వెంటనే గ్రౌండింగ్ చేయాలన్నారు. పాఠాశాలలు పునః ప్రారంభం నాటికి పనులు పూర్తయ్యేలా అధికారులు రోజువారి పనుల పురోగతిపై పర్యవేక్షన చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జడ్ సిఇఓ పి వినోద్, పి.ఆర్, ఎస్. ఇ. చంద్రమౌళిశ్వర రావు, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, పి.ఆర్. ఇ.ఇ. లు వెంకట రెడ్డి, కెవికె. శ్రీనివాస్, ఇ. ఇ. టిడబ్ల్యూ ఐడిసి నాగశేషు, మండల విద్యా శాఖ అధికారులు, ఇంజనీరింగ్ శాఖ ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బతుకు బండికి పెరుగుతున్న మద్దతు

**- 5వ రోజుకు చేరిన నిరసన**

**- మద్దతు తెలిపిన అఖిలపక్షం నాయకులు**

**- ఇల్లందు లారీ యూనియన్ సంఘీభావం**





**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

బతుకు బండిని రోడ్డు ఎక్కించాలంటూ లారీ ,టిప్పర్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సాగుతున్న నిరసన కార్యక్రమం శనివారం ఐదో రోజుకు చేరుకుంది. ఇల్లందు లారీ అసోసియేషన్ నాయకులు సంఘీభావం తెలపగా, అఖిలపక్షం నాయకుల నుంచి మద్దతు లభించింది. ఆర్ సి హెచ్ పి ని నిలిపివేసి రోడ్డు మార్గం ద్వారా బొగ్గును తరలించాలని, స్థానిక లారీలకు 40 శాతం బొగ్గును ఇవ్వాలని యూనియన్ వారు కోరుతుండగా. సింగరేణి యాజమాన్యం మాత్రం నిలిపివేయడం కుదరదని ఖరాకండిగా చెప్పడంతో, యాజమాన్యంతో పలు దఫాలుగా జరిగిన చర్చలు సైతం విఫలమయ్యాయి. తగ్గేది లేదంటూ లారీల యజమానులు, సింగరేణి యాజమాన్యం భీష్మించుకు కూర్చోవడంతో సమస్య కొలిక్కి రావడం లేదు. సింగరేణి వలన భూములు కోల్పోయిన కూడా అధైర్య పడకుండా తమ కాళ్లపై తాము నిలబడాలని ఉద్దేశంతో అప్పులు చేసి లారీలు కొనుగోలు చేశామని, భూములు తీసుకున్న రోజు ఉన్న మాటలు నేడు సింగరేణి యాజమాన్యం విస్మరించడం బాధాకరమని, భూ నిర్వాసితులుగా తమకు సింగరేణి యాజమాన్యం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు నిరసన కార్యక్రమం ఆగదని యజమానుల హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి రమేష్ రెడ్డి,పీ.ఎల్ ప్రసాద్, కోటిరెడ్డి,షేక్ కీజర్, నజీర్ బాబు, షేక్ లియాఖత్,ఐ.శ్రీనివాసరావు,మునీర్,కోట మోహన్ రావు, సూరిబాబు,వేముల విశ్వనాథం, మౌలాళి,దాసు,మిరియం మధు,మస్తాన్, అన్వర్, రెహమాన్ , చెరుకుపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## విదేశాల్లో చదివే విద్యార్థిని, విధ్యార్థులకు ఉపకార వేతనానికి మే 31లోగా దరఖాస్తు చేసుకోవాలి

**ఖమ్మం, సూర్య బ్యూరో మే 18:** 2024-25 సంవత్సరానికి ఖమ్మం జిల్లాలోని విదేశాల్లో చదివే గిరిజన విద్యార్థిని విద్యార్థులకు ఉపకార వేతనానికి మే 31లోగా దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి ఎన్. విజయలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విదేశాల్లో మాస్టర్స్ స్థాయి పి.హెచ్.డి. పోస్ట్, డాక్టోరల్ రీసెర్చ్ ప్రోగ్రాం నందు చదవాలనుకునే గిరిజన విద్యార్థిని, విద్యార్థులు ఈ పథకానికి అర్హులని అన్నారు. ఎంపికైన గిరిజన విద్యార్ధినీ, విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా ఉపకార వేతనాలు అందించనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన అర్హులైన గిరిజన విద్యార్థిని విద్యార్థులు ఈనెల 31లోగా https://overseas.tribal.gov.in వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకుని, ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి ఆ ప్రకటనలో కోరారు.

## విత్తనాలు ఎరువులు పురుగు మందులు నాణ్యమైనవి అందించాలి.. సిఐ తిరుపతిరెడ్డి





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్** సింగరేణి(కారేపల్లి మే18)వ్యవసాయ దారులు ఏరువాక సాగుతున్న తరుణంలో వర్షాలు ముందుగానే రావటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.దుక్కులు దున్నుకొని విత్తనాల కోసం ఎదురుచూస్తున్న రైతులు.ఈ సమయంలోనే మేలైన విత్తనాలు రైతులు ఎన్నుకోవాలని సింగరేణి సిఐ తిరుపతి రెడ్డి రైతులకు సూచించారు. విత్తనాలమే షాపులలో రైతులు తీసుకున్న విత్తనాలకు సరైన రసీదు తీసుకోవాలని రైతులకు సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నాణ్యమైన విత్తనాలు ఎరువులు పురుగు మందులు,అందించి మంచి పేరు తెచ్చుకోవాలని సింగరేణి సిఐ తిరుపతిరెడ్డి అన్నారు.శనివారం సింగరేణి మండల కేంద్రమైన సింగరేణి పెట్రోల్ బంకు సమీపంలో ఆర్కే అగ్రి ప్రొడక్ట్స్ విత్తనాలు, పురుగుమందుల దుకాణాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రధానంగా వ్యవసాయం ఆధారంగా ఈ ప్రాంత ప్రజల జీవనం సాగిస్తారని నాణ్యమైన సరుకులు అందించి వారి శ్రమకు సరైన ప్రతిఫలం ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో కారేపల్లి సీఐ తిరుపతి రెడ్డి, షాప్ యజమానులు కృష్ణ, రాజు,నాయకులు దేవులా నాయక్,లాలు నాయక్, భగవాన్ లాల్, కృష్ణ,శోభన్ బాబు,బాలు నాయక్, బాబులాల్,శివ నాయక్ ,రైతులు నాగేశ్వరావు మంగీలాల్, రవి,రాంసింగ్, పర్శా,బిచ్చ, మంగ్యా, పతియ్య,బాన్సిలాల్ తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా రాజకీయ తరగతులను జయప్రదం చేయండి.

**సిపిఎంఎల్ మాస్ లైన్ వైరా మండల కార్యదర్శి వెల్దండి బాబు పిలుపు.**



వైరా. సూర్యమేజర్ న్యూస్: మే 19,20 తేదీలలోఉదయం 9 గంటలకు వైరాలో అమరవీరుల నగర్ (మిట్టపల్లి ఫంక్షన్ హాల్) లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా రాజకీయ తరగతులు నిర్వహిస్తున్నామని, ఈ క్లాసులలో ప్రారంభో పన్యాసం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు చేస్తారని,కనుక ఎంపిక చేసిన ప్రతినిధులు హాజరై జయప్రదం చేయాలని వైరా పార్టీ మండల కార్యదర్శి ఎలదండి బాబు శనివారం ఒక ప్రకటనలో కోరారు. "గతితర్కం భౌతిక వాదం "అంశాన్ని రవన్న మెమోరియల్ ట్రస్ట్ జిల్లా ట్రెజరర్ ఆళ్ల రామారావు, "శ్రమ- సరుకు -పెట్టుబడి" అంశాన్ని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేజీ రాంచందర్, "భారతదేశ చరిత్ర" అంశాన్ని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం కృష్ణారెడ్డి, "కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం కార్యకర్తలు ఎలావుండాలి" అంశాన్ని పార్టీ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు బోధిస్తారని పార్టీ వైరా మండల కార్యదర్శి ఎలదండి బాబు తెలిపారు.

# పొంచి ఉన్న ప్రమాదం

**విద్యుత్ పునరుద్ధరణకై చర్యలు చేపట్టాలి**



కల్లూరు సూర్యమేజర్ న్యూస్: మండలం లో పెద్దకోరుకొండి గ్రామం నుండి బస్వాపురం వెళ్లే బిటి రోడ్డు నందు ఉన్న ట్రాన్స్ఫార్మర్ ప్రమాదకరంగా మారింది. భూమికి సమాంతరంగా ఉన్నటువంటి ట్రాన్స్ ఫార్మర్ చిన్న పిల్లలకు సైతం అందే విధంగా ఉండటంతో ప్రజలు,ఆ మార్గం ద్వారా వెళ్లి వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. రోడ్డుకి ఆనుకొని ఉన్న ట్రాన్స్ఫార్మర్ చూసి అక్కడకు వచ్చేసరికి బిక్కుబిక్కుమంటూ అరచేతులతో ప్రాణాలు పెట్టుకుని ప్రయాణిస్తున్నారని ప్రజలు తెలిపారు.కొన్ని నెలలుగా ఈ రోడ్డు పోస్తున్న తరుణంలో ప్రజలు ఎంతో భయభ్రాంతులకు గురి అయినారు అయినా ఏ అధికారి కన్నెత్తి చూడలేదు ఇటు రోడ్డు సంబంధించిన కాంట్రాక్టర్ గాని విద్యుత్ శాఖ అధికారులు గానీ రోడ్లు భవనాల అధికారులు గాని ఎవరు ఈ విషయంపై పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారని గ్రామస్తులు ఆరోపించారు. ఇంత ప్రమాదం పొంచి ఉన్న అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహించారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పుడు తొలకరి వర్షాలు ప్రారంభం అవుతున్న తరుణంలో రైతులు వ్యవసాయ పనులు చేసుకొనుటకు ముందుకు వస్తున్నారు.ఇలాంటి తరుణంలో వరి నారులు పోసుకోనుటకు విద్యుత్ మోటర్లు ఉపయోగం చాలా ఉన్నందున వాటిని ఉపయోగించుటకు విద్యుత్ సరఫరా లేకపోవటం వల్ల రైతుల ఇబ్బంది గురి అవుతున్న తరుణంలో వెంటనే ట్రాన్స్ ఫార్మర్ ఎత్తు మీద పెట్టి ఎలాంటి ప్రమాదం జరగకుండా సప్లయి ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని రైతులు ప్రాదేయ పడుతున్నారు.

ఇప్పటివరకు ట్రాన్స్ ఫార్మర్ విద్యుత్ పునరుద్ధరణ విషయంలో ఉన్న సమస్య అధికార యంత్రాంగం దృష్టి సారించకపోవడం వల్ల రైతులకు ఇబ్బందికరంగా మారే పరిస్థితిలు ఉన్నాయి. ఇప్పటికైనా నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై దృష్టి సారించి ఉన్నతాధికారులు తగు చర్యలు చేపట్టి రైతులు యొక్క వ్యవసాయానికి సంబంధించి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టి విద్యుత్ పునరుద్ధరణ చేపట్టాలని రైతులు గ్రామస్తులు కోరుతున్నారు.

**ప్రతిపాదనలు పంపి చర్యలు తీసుకుంటాం**


**మండల విద్యుత్ శాఖ అధికారి తిరపయ్య.....**

ఇట్టి విషయంపై పెద్దకోరుకొండి సబ్ స్టేషన్ ఏఈ ని వివరణ కోరగా ప్రతిపాదనలు సిద్ధం చేసి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారము కోసం చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# నేడు జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన

**ఖమ్మం రూరల్ మండలం నుంచి ప్రజల చెంతకే మీ శీనన్నకు శ్రీకారం**

**- తొలి రోజు మొత్తం 19గ్రామాల్లో పర్యటన**





**ఖమ్మం సూర్య బ్యూరో/రూరల్ న్యూస్:** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లాలో ఆదివారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నేరుగా ప్రజల చెంతకే వెళ్లి వారి సమస్యలు తెలుసుకునేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఖమ్మం రూరల్ మండలంలోని మారెమ్మ తల్లి దేవస్థానంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రజల వద్దకు వెళతారని తెలిపారు. పల్లెల్లోని నివాసాల వద్ద, ప్రధాన సెంటర్ లో గ్రామస్తులతో సమావేశమై.. సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపడతారని దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని 19 గ్రామాల్లో తొలిరోజు పర్యటన సాగుతుందని తెలిపారు.

# ఎన్నికల ఇంచార్జీ నియామకంపై బీఆర్ఎస్‌లో అగ్రహం

**బీఆర్ఎస్‌ను తాతా మధు నాశనం చేస్తున్నారని ఆరోపణ**



సింగరేణి సూర్య మేజర్ న్యూస్ సింగరేణి(కారేపల్లివే18)నల్గొండ, ఖమ్మం, వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి వైరా నియోజవర్గ బీఆర్ఎస్ ఇంచార్జీగా లాకావత్ గిరిబాబును నియమించటంపై సింగరేణి మండలం బీఆర్ఎస్ శ్రేణులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.2018,2024 ఎన్నికలలో బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ప్రచారం చేసిన వ్యక్తికి ఇంచార్జీగా ఎలా నియమిస్తారని వైరా నియోజవర్గ వర్గ బీఆర్ఎస్ మీడియా ఇంచార్జీ ఎస్‌కె.గౌసుద్దీన్,ఉద్యమకారుడు భూక్యా చందునాయక్‌లు ప్రశ్నించారు. వైరా నియోజవర్గ పార్టీ ఇంచార్జీ బానోత్ మదన్‌లాల్ ను సంప్రదించకుండా జిల్లాఅధ్యక్షులు తాతా మధు ఇష్టానుసారం ఇంచార్జీని నియమించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.వైరా నియోజవర్గంలో తాతా మధు జోక్యంతో పార్టీ తీవ్ర వ్యతిరేక పరిస్థితులు ఎదుర్కొంటుందన్నారు.పార్లమెంట్ ఎన్నికలలో కారేపల్లి మండలంలో చాలా గ్రామపంచాయతీలకు పైకం అందకుండా అడ్డుకున్నాడని ఆరోపించారు.ఇంచార్జీ నియామకంపై దిద్దుబాటు చర్యలు చేయకుంటే వైరా నియోజవర్గంలో తాతా మధు తిరగకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు.ఆయనను సస్పెండ్ చేయాలని డిమాండ్‌తో నిరహార దీక్షకు సైతం వెనకాడేది లేదని తేల్చి చెప్పారు.

# కౌన్సిలింగ్ ద్వారా గిరిజన గురుకుల కళాశాలలో ప్రవేశాలు..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి మే18)మండలంలోని గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో ప్రవేశాలకు ఈనెల 25న కౌన్సిలింగ్ జరుగుతుందని గాంధీనగర్ లోని గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యానందం తెలిపారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన గురుకుల బాలుర కళాశాలలో ప్రవేశాలకు కిన్నెరసాని గిరిజన సంక్షేమ కళాశాల నందు అధికారులు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గాంధీనగర్ గురుకుల కళాశాలలో ఎంపీసీ, బైపీసీలలో ప్రవేశాలు జరపటం జరుగుతుందన్నారు. ఈవిద్యాసంవత్సరం నుండి ఎప్‌సెట్,జేఈఈ మెయిన్స్‌కు శిక్షణ ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు.అసక్తికల విద్యార్థులు10వతరగతి ఉత్తీర్ణత పత్రం, స్టడీ, కుల,ఆదాయ ధృవీకరణలు,రెండు పాస్‌ఫోటోలతో కిన్నెరసానిలో జరుగు కౌన్సిలింగ్‌కు హాజరుకావాలని కోరారు.

# భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలి






**రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ వి పి గౌతమ్**

ఖమ్మం, సూర్య బ్యూరో భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం రాత్రి కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలను సందర్శించి, స్ట్రాంగ్ రూంల భద్రతను తనిఖీ చేశారు. లోకసభ సాధారణ ఎన్నికల పోలింగ్ అనంతరం ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గానికి చెందిన 7 అసెంబ్లీ సెగ్మెంట్ల ఇవిఎం లను శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూం లలో పటిష్ట 3 అంచెల బందోబస్తుతో భద్రపర్చారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, ఏఇఇ విశ్వనాథ్, జిల్లా ఆడిట్ అధికారి హుస్సేన్ నాయక్, కేంద్ర రక్షణ బలగాల అధికారులు ఉన్నారు.

# బస్సులో నుంచి జారి పడ్డ మహిళ మృతి...



కొణిజర్ల,సూర్య (మేజర్ న్యూస్)..బస్సులో ప్రయాణిస్తున్న మహిళ బస్సులో నుండి జారి వెనుక టైర్ కిందపడి చనిపోయిన సంఘటన మండలపరిష్యత్ కార్యాలయం సమీపాన శనివారం చోటుచేనుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దమునగాల గ్రామానికి చెందిన దూరు.అనూష ఖమ్మం లోని ఓ షాప్ యందు పనిచేస్తుంది.ఈ క్రమంలో రోజువారిగానే స్వగ్రామం నుండి కొణిజర్ల కు వచ్చిన తను ఖమ్మం వెళుతున్న ఎక్స్ ప్రెస్ ను ఆమె ఎక్కిన రెండు నిమిషాల వ్యవధిలో నే మండల కార్యాలయ సమీపం వద్ద రాగానే బస్సులో నుంచి జారి కిందపడిపోయుంది.అదే బస్సువెనుకాల టైర్లు ఆమె పై వెళ్లడంతో అనూష అక్కడే మృతి చెందినట్లు తెలిపారు.మృతురాలుకి ఇద్దరు చిన్న పిల్లలు,భర్త అశోక్ ఉన్నారు.కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు పోలీస్ లు తెలిపారు.

# పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల లో తీన్మార్ మల్లన్న ను అత్యధిక మెజారిటీతో గెలిపించండి

**లింగాల రవి కుమార్**



ఖమ్మం వరంగల్ నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తీన్మార్ మల్లన్న సీరియల్ నెంబర్ 2 మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ పిలుపునిచ్చారు సుదీర్ఘ కాలం పాటు జర్నలిస్టుగా పనిచేసి ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రశ్నించే గొంతుకగా పోరాడి పలుమార్లు జైలు కెళ్ళి అనేక నిర్బంధాలను ఎదుర్కొని ప్రజల పక్షాన నిలిచిన తీన్మార్ మల్లన్న ను గెలిపించడం ద్వారా యువతకు నిరుద్యోగులకు ప్రజలకు మంచి చేస్తాడని లింగాల రవికుమార్ అన్నారు ముఖ్యమంత్రి ఎ నుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రాడ్యుయేట్లు ఉద్యోగులకు లింగాల రవికుమార్ విజ్ఞప్తి చేశారు

## మానవత్వాన్ని చాటుకున్న కందాళ....





**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్... ఖమ్మం జిల్లా**
తిరుమలయపాలెం మండలం రాజారం గ్రామంలో ఇటీవల గడ్డి మందు తిని దాదాపు 200 పైన గొర్రెలు చనిపోయిన విషయాన్ని కందాళ ఉపేందర్ రెడ్డి తెలియగానే వెంటనే స్పందించి బాధితులతో వీడియోకాల్ మాట్లాడి వారికి తక్షణ సహాయంగా ఒక్కో గొర్రెకు 1000/- చొప్పున (సుమారుగా 2 లక్షల) రూపాయలు ప్రకటించి ప్రభుత్వం నుండి ఒత్తిడిచేసి సహాయం అందేవిధంగా చూస్తానని భవిష్యత్తులో అండాగా వుంటానని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబాలు కందాళ ఉపేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాణాల మధుసుధన్ రెడ్డి,కొప్పుల ఉపేందర్ రెడ్డి,రంగాపురం బాలకృష్ణ గౌడ్,పేర్ల కొమరయ్య, సంపత్,గణేష్,నరేష్ ,బిక్షం,సైదులు,నాగయ్య, వేల్పుల మల్లయ్య, టి రవీందర్ రెడ్డి,గుండాల సైదులు,జంపాల రమేష్,మందుల ఎల్లయ్య,శ్రీరంగం దినేష్,సామా వినయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు విత్తనాలు సబ్సిడీ పై అందించాలి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
రైతులకు అన్ని రకాల విత్తనాలను సబ్సిడీ పై అందించాలని వ్యవసాయ కార్మిక సంఘం పాలేరు డివిజన్ నాయకులు కాశిబోయిన అయోధ్య కోరారు. శనివారం మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ....వర్షాలు కురుస్తున్నందున్న జూన్ నెల మొదటి వారంలోనే రైతులకు అందించాలని డిమాండ్ చేశారు.రైతుల ను మోసం చేసేందుకు వివిధ రకాల విత్తనాలను అంటగట్టకుండా దుకాణాలలో అధికారులు తనిఖీలు చేపట్టాలని కోరారు. అదే విధంగా ఉపాధి హామీ పథకం కూలీలకు రావాల్సిన పెఓండింగ్ వేతనాలు ను వెంటనే అందించాలని అన్నారు. ఉపాధి పనులు రైతుల పొలాలలో పనులు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని అన్నారు. దీని వలన రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ఆకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా అమ్మవారి జయంతి వేడుకలు .....







**కూసుమంచి సూర్య మెజర్ న్యూస్.**
మన కుల దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలను శనివారం నాయకన్ గూడెం వాసవి క్లబ్ కపుల్స్ ఆధ్వర్యంలో అమ్మవారికి పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం తీర్థ ప్రసాదాల వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వాసవి క్లబ్ నాయకులు బూర్లే వేలాద్రి నరసింహరావు ,గొల్ల రంగయ్య , బచ్చు రంగారావు అధిక సంఖ్యలో వాసవి క్లబ్ కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## రైతులకు నకిలీ విత్తనాలపై అవగాహనా సదస్సు



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**
మండలంలోని లోక్యతండ , నెలపట్ల గ్రామాలలో రైతులకు వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి మాట్లాడుతూ, రైతులందరూ నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సూచించారు. గ్రామాలలో ఇంటింటికి తిరిగి ఎవరైనా గుడ్డ సంచులలో కానీ, నకిలీ లేబుల్ తో ఉన్న ప్యాకెట్లలో కానీ విత్తనాలు అమ్మినట్లయితే ఎట్టి పరిస్థితుల్లోనూ అటువంటి వారి వద్ద విత్తనాలు తీసుకోవద్దని, లైసెన్స్ కలిగిన అధికృత డీలర్ నుండి మాత్రమే విత్తనాలను తీసుకోవాలని ఆమె రైతులకు సూచించారు.

పంట కాలం పూర్తయ్యే వరకు బిల్లును జాగ్రత్తపరచుకోవాలని సూచించారు. గ్రామాలలో ఎవరైనా అనుమతి లేకుండా విత్తనాలు అమ్ముతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే తమకు తెలియజేయాలని కోరారు. అనంతరం వేసవిలో లోతు దుక్కులు చేయడం వలన భూమి లోపల పొరల్లో ఉన్న పురుగుల యొక్క గ్రుడ్లు లార్వాలను నశింప చేయొచ్చని తెలిపారు. అదే విధంగా జనుము ,జీలుగా, పిల్లి పెసర వంటి పచ్చిరొట్ట పైర్ల వల్ల కలిగే ఉపయోగాలను రైతులకు వివరించారు. మట్టి పరీక్ష నమూనాలను ఏ విధంగా సేకరించాలి మరియు మట్టి పరీక్ష ఫలితాల విశ్లేషణ గురించి తెలియజేశారు. అనంతరం వరి పంట అవశేషాలను తగలబెట్టడం ద్వారా జరిగే అనర్ధాలను గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వంశి కృష్ణ , రైతులు పాల్గొన్నారు.

## పట్టభద్రులకు పోల్ స్లిప్పులు పంపిణీ

### -పోలింగ్ కేంద్రాలను సందర్శించిన తహశీల్దార్




**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నిక నిర్వహణ కు అధికారులు సన్నద్ధమయ్యారు. ఈ నెల 27న పోలింగ్ జరుగుతుండటంతో ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేశారు. శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం లో ఆయా పంచాయతీ కార్యదర్శులు, బీఎల్ వో లకు పోల్ స్లిప్పులను పంపిణీ చేశారు. మండలం లోని 32 గ్రామ పంచాయతీలలో 3,081 మంది ఓటర్లు ఉన్నారు. వీరికి బీఎల్ వో లు ఇంటికి వెళ్లి స్లిప్పులు పంపిణీ చేస్తున్నారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను తహశీల్దార్ గౌరీశంకర్ పరిశీలించారు. నాలుగు కేంద్రాలలో ఏర్పాట్లు ను పరిశీలించారు. పోలింగ్ కు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కేంద్రాల వద్ద ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలకు అవసరమైన సిబ్బందిని కూడ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆలస్యం మధుసూదన్ రావు, నేలకొండపల్లి పంచాయతీ కార్యదర్శి దేవేందర్,బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

## రాజేశ్వరపురం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద రైతుల ఆందోళన

### -రైతులను అవమానించారంటూ... గేటు వేసి నిరసన





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
విద్యుత్ సమస్య ను చెప్పేందుకు రాజేశ్వరపురం విద్యుత్ స్టేషన్ కు వెళ్లితే రైతును అవమానించారని... శనివారం రైతులు సబ్ స్టేషన్ ప్రధాన గేట్ ను మూసివేసి ఆందోళన చేశారు.రైతుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలం లోని రాజేశ్వరపురం విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలోని మోటాపురం గ్రామానికి చెందిన రైతు బాగం మురళీ శనివారం విద్యుత్ సబ్ స్టేషన్ కు వెళ్లారు. తమ విద్యుత్ లైన్ కు అధికంగా కనెక్షన్ లు ఇవ్వటం వలన తీవ్ర సమస్యలు ఏర్పడుతున్నాయని... కొత్త కనెక్షన్లు ఇవ్వద్దని ఏఈ బాలాజీ ని కోరారు. ఒక వేళ కొత్త కనెక్షన్ లు ఇవ్వాలని అనుకుంటే కొత్త ట్రాన్స్ ఫార్మర్ ను మంజూరు చేయాలని కోరారు. ఈ క్రమంలో ఏఈ నా విధులు మీరే చెబుతారా అని రైతును ప్రశ్నించారు. దీంతో ఇరువురు మధ్య వివాదం జరిగింది. దీంతో ఆఫీస్ నుంచి బయటకు వెళిపో అన్నారని రైతు మురళీ ఆవేదన వ్యక్తం చేశారు. అవమానంతో సబ్ స్టేషన్ ప్రధాన గేటును మూసివేసి ఆందోళన చేశారు. విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన రైతులు కార్యాలయంకు చేరుకొని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలం కు చేరుకొని రైతులతో చర్చించడంతో ఆందోళనలు విరమించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఏఈ తీరుపై జిల్లా ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయంపై రాజేశ్వరపురం కోరగా... తాను రైతులను ఎవరిని అవమానించలేదని పేర్కొన్నారు. వ్యక్తిగత పంచాయతీ వలన ఇతర రైతులకు కనెక్షన్ ఇవ్వొద్దని రైతు చెప్పారు. కాదా మా విధులు కూడా మీరే చెబుతారా అని ప్రశ్నించాను తప్ప ఎవరిని అవమానించలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో విశ్వ విద్యాలయాన్ని స్థాపించాలి

## -ప్రైవేటు విద్యా సంస్థల్లో ఫీజులను నియంత్రించాలి, -ఎంఎల్సి ఎన్నికల్లో మల్లన్నకు మద్దతు

## -ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మణికంఠ, లక్ష్మణ్

ఖమ్మం సూర్య ప్రతినిధి :




విద్యా గుమ్మంగా భాసిల్లుతున్న ఖమ్మంజిల్లాలో విశ్వ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మణికంఠ రెడ్డి, పుట్టా లక్ష్మణ్ లు డిమాండ్ చేశారు. విద్యా రంగంలో ఆది నుంచి పేరెన్నిక గన్న ఖమ్మం పట్ల పాలక వర్గాలు వివక్ష ప్రదర్శిస్తున్నాయని వారు ఆరోపించారు. శనివారం ఖమ్మం సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మణికంఠ రెడ్డి మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో విద్యావ్యవస్థ గాడి తప్పిందని విద్యార్థుల జీవితాలతో గత ప్రభుత్వం చెలగాటమా డిందన్నారు. బిజెపి -విద్యను కాషాయికరణ చేసేందుకు ప్రయత్నిస్తుందని అందుకే నూతన జాతీయ విద్యా విధానాన్ని తెచ్చిందని దీనిని ఏఐఎస్ఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని మణికంఠ రెడ్డి తెలిపారు.రేవంత్రెడ్డి ప్రభుత్వం -టెట్ పరీక్షా కేంద్రాల ఏర్పాటులో అభ్యర్థులను ఇబ్బందులు పెడుతుందని ఆరోపించారు. దూర దూరంగా -పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం ఇబ్బందికరంగా మారిందన్నారు. పట్టభద్రుల శాసన మండలి -ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు ఓటు అడిగే హక్కు లేదన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు -ఏఐఎస్ఎఫ్ పూర్తి మద్దతు ప్రకటిస్తుందన్నారు. రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రైవేటు విద్యా సంస్థల్లో ఫీజుల వసూళ్లపై నియంత్రణ లేకపోవడంతో ఇష్టానుసారంగా వసూళ్లకు పాల్పడు తున్నారని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఫీజుల నియంత్రణను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మధ్యతరగతి ప్రజలను కొన్ని విద్యా సంస్థలు దోపిడీ చేస్తున్నాయని లక్ష్మణ్ తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో నియమకాలు త్వరితగతిన పూర్తి చేయాలని, మౌలిక వసతులను కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థి, యువకులతో పాలకులు చెలగాటమాడుతున్నారని ఇచ్చిన ఏ వాగ్దానాన్ని నిలబెట్టుకోవడం లేదన్నారు. యువత, విద్యార్థులను విస్మరించడమే బిఆర్ఎస్ ఓటమికి కారణమని లక్ష్మణ్ తెలిపారు. ఎంఎల్సి -ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నకు మద్దతునిచ్చి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మీడియా సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, సతకు ప్రవీణ్, రాష్ట్ర సమితి సభ్యులు మడుపల్లి లక్ష్మణ్, -వెంకటేష్, జిల్లా నాయకులు మధు, శివ, చందులాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుకను గెలిపించండి...తాత.మధు

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..



జరగబోవు గ్రాడ్యుయేషన్ ఎం ఎల్ సి ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుక ఐన బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల.రాకేష్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆపార్టీ జిల్లా అధ్యక్షులు,ఎం ఎల్ సి తాత. మధు ఓటర్లకు విజ్ఞప్తి చేసారు.శనివారం తీగలబంజర గ్రామానికి చే%శీ%దిన బి ఆర్ ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు రహిం కూతురు వివాహానికి హాజరైన తాత.మధు నవదంపతులను ఆశీర్వదించారు. అనంతరం ఖమ్మం,నల్లగొండ,వరంగల్ నియోజకవర్గ గ్రాడ్యుయేషన్ ఎం ఎల్ సి గా పోటీచేస్తున్న అభ్యర్థి రాకేష్ రెడ్డి విజయం కోసం ఆకాంక్షిస్తూ నియోజకవర్గ ఇంచార్జ్ లకవత్.గిరిబాబు తో కలిసి విలేకర్లతో మాట్లాడుతూ...ఎన్నో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నిరవేర్చలేదని గడిచిన 150 రోజుల పాలనలో ఇప్పటికే రేవంత్ రెడ్డి పై ప్రజల్లో విశ్వాసం కోల్పోయారని అన్నారు.రాకేష్ రెడ్డి చాలా గొప్ప మనసున్న వాడ్ని, విద్యావంతుడు సౌమ్యుడు,ప్రజాసమస్యలపై పూర్తిగా అవగాహన ఉన్న వ్యక్తి గెలిస్తే చట్టసభలో ప్రశ్నించే గొంతుకావుతాడాని అన్నారు.తన గెలుపుకోసం నియోజకవర్గ%శీ%,మండల,గ్రామస్థాయిలో కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని నాయకులంతా ఐక్యతతో పనిచేసి అభ్యర్థి గెలుపుకు కృషిచేయలన్నారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేస్తున్న తీన్మార్ మల్లన్న (నవీన్) ఒక చీటర్,బ్లాక్ మెయిల్ తనను చుస్తే వ్యాపారస్తులు,విద్య సంస్థ ల యాజమాన్యులు,పత్రిక రంగంలో పనిచేసే కొందరు భయపడు తున్నారని,కమ్యూనిస్టు నేత మచ్చలేని నాయకుడు బివి రాఘవులును కూడా ఇబ్బందులు పెట్టిన సందర్భాలు ఉన్నాయన్నారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిపై పాలకుల్లో కొందరు అసంతృప్తిగా ఉన్నారని,ఆపార్టీకి చెందిన నాయకులలో ఆయనపై మంచి అభిప్రాయం లేదని గుర్తు చేస్తూ విద్యావంతులు ఆలోచన చేసి ఈ నెల 27న జరగబోవు ఎన్నికల్లో పోటీచేస్తున్న విద్యావంతుడు,ఫీలాస్పి చేసిన మేధావి బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి రాకేష్ రెడ్డి బ్యాలెట్ లో ఉన్న వరస నెంబర్ 3 దానికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు.ఈ కార్యక్రమలో జడ్పిటిసి సభ్యులు పోట్ల.కవిత,జిల్లా నాయకులు పోట్ల.కవిత, కిలారు.మాధవరావు ,పాసంగులపాటి. శ్రీను, ఖాదర్,కోవిన్ని.గోపాల్ రావు,రాందాస్ నాయక్,సొంద్ మియా,తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు

ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్



తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి శనివారం ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో అర్చకులు పంచామృతా లతో ఘనంగా సర్వంగాభిషేకం ,ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి ముత్యాల కవచ అలంకారం చేసి భక్తులకు దర్శనం కల్పించారు.శనివారం కావడంతో ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామి వారి ఆలయంతో పాటుగా అన్ని ఉప ఆలయాలను దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు. మహిళా భక్తులు పొంగళ్ళు చేసి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఎదుట నివేదన చేసి స్వామివారి మొక్కులు తీర్చుకున్నారు.భక్తులు తమ నూతన వాహనములకు స్వామివారి సన్నిధిలో పూజలు నిర్వహించు కున్నారు. పద్మావతి అమ్మవారి ఆలయ అర్చకులు మారుతి రఘురామకృష్ణ మాట్లాడుతూ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు అందరూ కూడా పద్మావతి దేవి ఆలయాన్ని దర్శకరిం చుకుంటేనే జమలాపురం యాత్ర సఫలీ కృతం అవుతుందని, తప్పనిసరిగా భక్తులు పద్మావతి ఆలయాన్ని దర్శించు కోవాలన్నారు. వచ్చిన భక్తులకు ఉచిత అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఈవో కొత్తూరు జగన్మోహనరావు, చైర్మన్ ఉప్పల శ్రీరామచంద్ర మూర్తి,ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ,ఆలయ పర్యవేక్షకురాలు కె విజయ కుమారి,కృష్ణ ప్రసాద్, ఆలయ సిబ్బంది, అర్చకులు,భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా అమ్మవారి జయంతి వేడుకలు .....

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్.



మన కుల దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలను శని వారం నాయకన్ గూడెం వాసవి క్లబ్ కపుల్స్ ఆధ్వర్య లో అమ్మవారికి పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం తీర్థ ప్రసాదాల వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వాసవి క్లబ్ నాయకులు బూర్లే వేలాద్రి నరసింహరావు ,గొల్ల రంగయ్య , బచ్చు రంగారావు అధిక సంఖ్యలో వాసవి క్లబ్ కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# అనాధాశ్రమంలో అన్నదానం , ఫ్రూట్స్ పంపిణీ

సూర్య మేజర్ న్యూస్ :-





ఖమ్మం నగరంలో గ్లోబల్ ఇన్స్టిట్యూషన్స్ మరియు గ్లోబల్ రిషి స్టడీ హాల్ డైరెక్టర్ అయినటువంటి వరికూటి మోహన్ తమ్ముడు రిషి.బర్త్ డే సెలబ్రేషన్స్ ఇన్స్టిట్యూట్లో మరియు స్టడీ హాల్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది . అనంతరం మదర్ తెరిసా ట్రస్ట్ మరియు అనాధాశ్రమంలో అన్నదానం ఫ్రూట్స్ పంపిణీ చేశారు . ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ ఎల్లయ్య మరియు రిటైర్డ్ హెచ్ఎం చిలకబట్టిన కనకయ్య , యోనా ఆర్ట్స్ యోనా , మోహన్ తదితరులు పాల్గొన్నారు .

# నేడు జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన

**- ఖమ్మం రూరల్ మండలం నుంచి ప్రజల చెంతకే మీ శీనన్నకు శ్రీకారం**

**- తొలి రోజు మొత్తం 19గ్రామాల్లో పర్యటన**

ఖమ్మం రూరల్, సూర్య మేజర్ న్యూస్



ఖమ్మం రూరల్: తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మా ణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీని వాసరెడ్డి జిల్లాలో ఆదివారం పర్యటించ నున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నేరుగా ప్రజల చెంతకే వెళ్లి వారి సమస్యలు తెలుసుకునేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఖమ్మం రూరల్ మండలంలోని మారెమ్మ తల్లి దేవస్థానంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రజల వద్దకు వెళతారని తెలిపారు. పల్లెల్లోని నివాసాల వద్ద, ప్రధాన సెంటర్ లో గ్రామస్తులతో సమావేశమై.. సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపడతారని దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని 19 గ్రామాల్లో తొలిరోజు పర్యటన సాగుతుందని తెలిపారు.

# వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఎంఎల్సి ఎన్నికల్లో ఏనుగులను గెలిపించండి

**- మాజీ ఎం ఎల్ ఏ హరిప్రియ**



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-వరంగల్-ఖమ్మం-నల్లగొండ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి ని గెలుపును కాంక్షిస్తూ ఈ నెల 20 న ఇల్లందు పట్టణంలోని జె కే కాలనీ వద్ద గల సింగరేణి స్కూల్ గ్రౌండ్ నందు పట్టభద్రుల సంవస్మ నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ తెలిపారు.ఈ సమావేశానికి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. ఈ సమావేశానికి ఇల్లందు నియోజకవర్గ పట్టభద్రులు, బిఆర్ఎస్ పార్టీ నేతలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు ,అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆమె కోరారు.

# ఎల్ఐఏఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు గా ఒర్రె వీరభద్రరావు నియామకం



అశ్వాపురం,సూర్య(మేజర్ న్యూస్) - వరంగల్ డివిజన్ లోని భద్రాచలం శాఖ ఎల్ ఐ ఏ ఎఫ్ ఐ ప్రధాన కార్యదర్శి గా పనిచేసిన సీనియర్ ఏజెంట్ల సమాఖ్య నాయకులు అశ్వాపురం మండల వాస్తవ్యుడుఒర్రె వీరభద్రరావు ని ఏజెంట్ల సమాఖ్య కేంద్ర కమిటీ సభ్యులు గా నియమించటం జరిగింది. అఖిల భారత ఎల్ ఐ ఏ ఎఫ్ ఐ సెక్రటరీ జనరల్ భీమిశెట్టి మార్కండేయులు ద్వారా ఉత్తర్వులు అందుకున్న సందర్బంగా వారికీ ఈ సందర్బంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో వరంగల్ డివిజన్ లో ఎల్ ఐ ఏ ఎఫ్ ఐ ని మరింత బలోపేతం చేయాలనీ అలాగే ప్రణాళిక బద్ధంగా భాద్యత యుతంగా పనిచేసుకుంటు ముందుకు దూసుకెళ్తున్న సమర్ధుడికి వీరభద్రరావు కు కేంద్ర కమిటీ సభ్యులుగా పదవి వరించడం సంతోషంగా ఉందన్నారు.

# వరి రైతులు ధర్నా చేయటం సరైంది కాదు

**- పంటకు అనువైన కాలంలో నాట్లు వేయకపోవడం తో దిగుబడి తక్కువ వస్తుంది.**

పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) - పాల్వంచ మండలంలోని కోడిపుంజుల వాగు పూసల తండా గ్రామాలకు చెందిన వరి రైతులు ఎక్కువ దిగుబడి రాలేదని తమ షాపు ముందు ధర్నా చేయటం సరి అయింది కాదని శ్రీలక్ష్మి ప్రసన్న ఫెర్టిలైజర్స్ యాజమాన్యం తెలిపింది. వివరాల్లోకి వెళితే వరి పంట నాట్లు వేసే సమయంలో విత్తనాలు తీసుకుపోయిన రైతులు సకాలంలో వెంటనే నాట్లు వేయకుండా సుమారు 45 రోజులపాటు ఆలస్యం గా వేసినందునే అధిక దిగుబడి రాకపోవడానికి కారణమని తెలిపారు. మండలంలో మరికొన్ని గ్రామాలకు చెందిన రైతులు వెంటనే అనువైన కాలంలోనే ఆలస్యం చేయకుండా నాట్లు వేయటంతో వారికి మంచి దిగుబడే వచ్చిందని తెలిపారు. వారి తప్పును తమపై రుద్దుతూ తమ ఎరువులు విత్తనాలు మంచివి కావని ధర్నాకు దిగటం సమంజసం కాదని లక్ష్మీ ప్రసన్న షాపు యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. తప్పంతా వారిపై పెట్టుకుని తాము గిరిజనులమంటూ ధర్నాకు దిగటం మిగతా రైతులను తప్పుదారి పట్టించడమేనని ఖండించారు.

# ఘనంగా శ్రీ వాసవి అమ్మవారి జయంతి మహోత్సవము

చుంచుపల్లి,సూర్య(మేజర్ న్యూస్)- వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి సందర్భంగా బాబు క్యాంప్ రామాలయంలో ఆర్యవైశ్య చుంచుపల్లి మండల కమిటీ అధ్యక్షులు వారణాసి సురేష్ ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకములు, పూజలు, హారతుల సేవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన ప్రతివారు తీర్థ ప్రసాదములు తీసుకొని ఆశీర్వాదములు పొందారు. ఈ పూజా కార్యక్రమంలో వారణాసి సురేష్ దంపతులు , తమ్మిశెట్టి మహేష్ దంపతులు, తమ్మిశెట్టి విజయ్, తెల్లాకుల నవీన్ దంపతులు వారణాసి వెంకటేశ్వరరావు (బాబు)దంపతులు, వందనపు వీరభద్రం దంపతులు, దొంతుల వెంకన్న,గరిణే వెంకటేశ్వరావు , వాసా సాయి, నాగు బండి రాంబాబు, మహంకాళి నాగభూషణం, చందా వీరు, తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి పాలనలో దేశ సంపద కార్పొరేట్ వ్యక్తుల చేతుల్లో కేంద్రీకృతం

**-రాష్ట్రవ్యాప్తంగా పర్సా సత్యనారాయణ శత జయంతి ఉత్సవాలు**

**-ప్రెస్ మీట్ లో సిఐటియు అఖిలభారత కోశాధికారి ఎం సాయిబాబు**




కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )- బిజెపి పాలనలో దేశ సంపద కార్పొరేట్ వ్యక్తుల చేతుల్లో కేంద్రీకృత మైందని సిఐటియు అఖిలభారత కోశాధికారి ఎం సాయిబాబు అన్నారు.శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.కార్మికోద్యమ నిర్మాత, స్వాతంత్ర సమరయోధుడు, పాల్వంచ మాజీ ఎమ్మెల్యే సిఐటియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొదటి అధ్యక్షులు పర్సా సత్యనారాయణ శత జయంతి ఉత్సవాలు 2023 జూన్ 2 నుండి 2024 జూన్ 2 వరకు రాష్ట్రవ్యాప్తంగా సీఐటీయు రాష్ట్ర కమిటీ నిర్వహించిందని తెలిపారు. పర్సా సత్యనారాయణ శత జయంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా 2024 మే 22 వర్ధంతి నుండి జూన్ 2 వరకు పది రోజులు, జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో సిఐటియు అనుబంధ రంగాలు సింగరేణి పని కేంద్రాల వద్ద , పరిశ్రమల కేంద్రాల వద్ద సభలు సమావేశాలు నిర్వహించి పర్స జీవిత విషయాలు పోరాటాలను వర్తమాన రాజకీయాలు కార్మికుల సమస్యలపై సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. స్థానిక కొత్తగూడెం క్లబ్ లో మే 31, జూన్ 1.. రెండు రోజులు శత జయంతి ఉత్సవాలు ముగింపు సభ ఉంటుందన్నారు.ఈ సభలో పర్సా తో కలిసి పని చేసిన సీనియర్ ట్రేడ్ యూనియన్ నాయకులకు ఆత్మీయ అభినందన కార్యక్రమం ,పర్సా జీవిత విశేషాలు పోరాటాల విషయాల్లో కూడిన ఫోటో ప్రదర్శన నిర్వహిస్తున్నామన్నారు.బిజెపి విధానాలు దేశాన్ని విధ్వంసం చేస్తున్నాయని, రాజ్యాంగ పునాదులను దెబ్బతీస్తున్నాయని, రాజ్యాంగానికి పునాదిగా ఉన్న ప్రజాస్వామ్యం, లౌకిక విలువలు, సామాజిక న్యాయం ఫెడరలిజం అంశాలను వాటి స్ఫూర్తిని రాజ్యాంగం నుండి తొలగించే కుట్ర చేస్తుందని ఆరోపించారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం చేస్తున్న ఉద్యమంలో కార్మిక వర్గాన్ని భాగస్వాములు చేయడమే సీఐటీయూ కీలకమైన కర్తవ్యం గా ముందుకు కొనసాగుతుందన్నారు. ప్రభుత్వ రంగమే లేకపోతే దేశ ఆర్థిక వ్యవస్థ బలహీన పడిపోతుందన్నారు. ఆర్థిక వ్యవస్థను కాపాడేందుకు ప్రభుత్వ రంగాన్ని రక్షించేందుకు కార్మికుల ఐక్య పోరాటాలు చేయాలని అన్నారు.ఇండియా బ్లాక్ గెలవడం వల్ల ప్రజలకు కొంత మేరకు మేలు జరుగుతుందన్నారు. ప్రజలను మతం కులం పేరిట మధ్య చిచ్చు పెట్టిన విధానాలపై ఐక్య పోరాటాలు నిర్వహించడం ద్వారా పర్సాకు నిజమైన నివాళి అన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి మధు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్, సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మచారి,సిఐటియు జిల్లా కోశాధికారి జి పద్మ,సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డి వీరన్న, కే సత్య, దొడ్డ రవి, జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్,తదితరులు పాల్గొన్నారు.




# పట్టభద్రుల సమావేశాన్ని జయప్రదం చేయండి - దొడ్డ డేనియల్.



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగే పట్టభద్రుల సమావేశాన్ని జయప్రదం చేయాలని ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ డానియల్ పట్టభద్రులను కోరారు. ఖమ్మం వరంగల్ నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న పోటీ చేయనున్నారని ఇల్లందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించే పట్టభద్రుల సన్నాక సమావేశానికి ఈనెల 20వ తేదీన తీన్మార్ మల్లన్న రానున్నారని వారి విజయాన్ని కాంక్షిస్తూ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసే పట్ట బద్రుల సన్నాక సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆయన తెలిపారు.

# గ్రూప్ ఇన్సూరెన్స్ పాలసీ న్యాయవాదులందరికీ వర్తింప చేయాలి

**- ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ డిమాండ్.**

కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్) - మే నెలతో కాలపరిమితి తీరబోతున్న అడ్వకేట్స్ గ్రూప్ ఇన్సూరెన్స్ పాలసీని 2019 సంవత్సరం తరువాత వృత్తిలోకి వచ్చిన యువ న్యాయవాదులకు కూడా వర్తింప చేసి హెల్త్ కార్డులు జారీ చేయాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఏ.ఐ.ఎల్.యు) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది.ఈ మేరకు ఏ.ఐ.ఎల్.యు ప్రతినిధి బృందం శనివారం న్యాయ శాఖ కార్యదర్శి ఆర్.తిరుపతి ని రాష్ట్ర సచివాలయంలోని ఆయన కార్యాలయంలో కలుసుకుని వినతి పత్రం సమర్పించారు. 2024-2025 సంవత్సరానికి కొత్త గ్రూప్ ఇన్సూరెన్స్ పాలసీకి న్యాయవాదుల జాబితాను సరిచేయాలని, చనిపోయిన న్యాయవాదుల పేర్లు తొలగించాలని, ప్రస్తుత జాబితాలో లేని యువ న్యాయవాదుల పేర్లు చేర్చాలని వినతి పత్రంలో కోరారు. తెలంగాణ బార్ కౌన్సిల్ నుండి మొత్తం సమాచారం తెప్పించుకుని, బార్ అసోసియేషన్లతో సమన్వయంతో జాబితా తయారు చేయాలని వినతి పత్రంలో కోరారు. వయో పరిమితి విధించకుండా న్యాయవాదులందరికీ భీమా సౌకర్యం వర్తింప చేయాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల సంక్షేమ ట్రస్ట్ నుండి, న్యాయవాదులకు, వారి కుటుంబ సభ్యులకు, వైద్య ఖర్చుల నిమిత్తం జారీ చేస్తున్న గ్రూప్ ఇన్సూరెన్స్ పాలసీని రెండు లక్షల నుండి ఐదు లక్షల రూపాయలకు పెంచాలని కోరారు.వివిధ ప్రాంతాల న్యాయవాదులు తక్షణ నగదు రహిత చికిత్సను పొందేందుకు సహాయపడే నెట్వర్క్ ఆసుపత్రుల జాబితాలో అన్ని జిల్లా హెడ్ క్వార్టర్స్ ఉన్న మరికొన్ని ఆసుపత్రులను జోడించాలని కోరారు. న్యాయవాదుల తల్లిదండ్రులకు కూడా భీమా కవరేజీని విస్తరింప చేయాలని కోరారు. ప్రసూతి ఖర్చులు కూడా పాలసిలో చేర్చాలని వినతి పత్రంలో కోరారు. ప్రతినిధి బృందంలో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఏ.ఐ.ఎల్.యు) రాష్ట్ర గౌరవాధ్యక్షులు జి.విద్యాసాగర్, అధ్యక్షులు కొల్లి సత్యనారాయణ, కోశాధికారి ఇ. వేణుగోపాల్, ఉపాధ్యక్షురాలు చందాల శైలజ, రాష్ట్ర కమిటీ సభ్యులు ఏడునూతల శ్రీనివాసరావు, మీసాల వెంకటేశ్వర్లు, రమేష్ కుమార్ మక్కడ్, పి. కిషన్ రావు, ఎం. శంకరయ్య, వై.మంజులత ఉన్నారు.



సూర్య
www.suryaa.com
ఆదివారం19, మే 2024

# గ్రూప్-1 ప్రిలిమినరీ ఎగ్జామ్ కు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి..




**–టీజి పి ఎస్ సీ చైర్మన్ మహేందర్ రెడ్డి**

కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్):జూన్ 9న జరగనున్న గ్రూప్ -1 ప్రిలిమినరీ ఎగ్జామ్ కు అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని టీజి పీ ఎస్ సీ చైర్మన్ మహేందర్ రెడ్డి ఆదేశించారు. గ్రూప్-1 ప్రిలిమినరీ ఎగ్జామ్ కు సంబంధించిన ఏర్పాట్లపై శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లు సీపీలు, ఎస్పీలు డీసీపీలతో టీ జి పీ ఎస్సీ సీ చైర్మన్ మహేందర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. శనివారం ఐ డి ఓ సి కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల , అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలసి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా టీజి పి ఎస్ సీ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పరీక్ష ప్రశాంతంగా పారదర్శకంగా జరిగేలా కలెక్టర్లు ఎస్పీలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి తప్పిదాలు జరగకుండా చూసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మాత్రం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని వసతులు కల్పించాలని పేర్కొన్నారు. తగిన నిఘా వ్యవస్థను కూడా ఏర్పాటు చేసుకోవాలని, ఈ మేరకు సీసీ కెమెరాలు అమర్చాలని సూచించారు. సెల్ఫోన్లతోపాటు ఎలక్ట్రానిక్ సంబంధించిన వస్తువులను పరీక్ష కేంద్రాల్లోకి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించవద్దని ఆదేశించారు. కలెక్టర్లు పోలీస్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఆయా పరీక్ష కేంద్రంలో తగిన బందోబస్తు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓఎంఆర్ షీట్లు, ప్రశ్నపత్రాలను ఆయా పోలీస్ హెడ్ క్వార్టర్లలో తగిన బందోబస్తు మధ్య ఉంచాలని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలకు వాటిని జాగ్రత్తగా తీసుకెళ్లాలని, పరీక్ష కంటే ముందు ఇన్ టైంలో చేరేలా చూడాలని సూచించారు. జూన్ 9న 10:30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి అభ్యర్థులను కేంద్రాల్లోకి అనుమతించాలని, అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. అభ్యర్థులు ఇన్విజిలేటర్లు సెల్ ఫోన్లు తీసుకెళ్లకుండా ప్రత్యేక దృష్టి సారించాలని వివరించారు. పరీక్ష కేంద్రాల్లో కిటికీల వద్ద తగిన భద్రత సిబ్బందిని ఉంచాలని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రహరీ గోడల వెంట చుట్టూరా తగిన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షలకు సంబంధించి ఎలాంటి మాస్ కాపీయింగ్, పేపర్ లీకేజీ జరగకుండా పకడ్బందీగా వ్యవహరించాలని తెలిపారు. రీజినల్ కోఆర్డినేటర్స్ చీఫ్ సూపరిండెంట్లు పరీక్ష ముగిసే సమయం వరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండేలా చూసుకోవాలని, మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని పేర్కొన్నారు. పలు జాగ్రత్తలపై అధికారులకు టీజి పీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు. దివ్యాంగులకు ప్రత్యేక గదులు ఏర్పాటుచేయలన్నారు. జిల్లాల లో 18,663 మంది అభ్యర్థులు హాజరవుతున్నందున అభ్యర్థులు ఇబ్బంది పడకుండా చూడాలని సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల గ్రూప్ -1 పరీక్ష ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల మాట్లాడుతూ గ్రూప్ -1 ప్రిలిమినరీ ఎగ్జామ్ సందర్భంగా సెల్ ఫోన్ లను, ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రాల్లోనికి ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అధికారులను ఆదేశించారు. ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలని సూచించారు.జిల్లాలో గ్రూప్ వన్ ప్రిలిమినరీ ఎగ్జామ్ కు 21 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 8875 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులు ఇబ్బందులు పడకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. పరీక్ష జరిగే రోజున ఉదయమే తగిన భద్రత మధ్య ఓఎంఆర్ షీట్లు, ప్రశ్నాపత్రాలను తరలించాలని పేర్కొన్నారు. అభ్యర్థులు కన్ఫ్యూజ్ కాకుండా ఒక ప్రధాన గేటు ద్వారానే పరీక్ష కేంద్రంలోకి పంపించాలని సూచించారు. పోలీస్ సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతనే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలని పేర్కొన్నారు. జూన్ 9న 10:30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి అభ్యర్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలని, 10 గంటలకు పరీక్ష కేంద్రాల ప్రధాన గేట్లు మూసివేయాలని ఆదేశించారు. అభ్యర్థుల బయోమెట్రిక్ వెరిఫికేషన్ క్షుణ్ణంగా నిర్వహించాలని సూచించారు. ఎక్కడ ఎలాంటి తప్పిదాలు జరగకుండా అధికారులు చూసుకోవాలని, నిర్లక్ష్యంగా మాత్రం ఉండవద్దని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల్లో లైట్లు, ఫ్యాన్లు, తాగునీరు మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ నెల 22న హైదరాబాద్లో బయోమెట్రిక్ పోలీస్ ఆఫీసర్లు, పోలీస్ నోడల్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. పరీక్ష కేంద్రాల్లో గట్టి నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు ప్రశాంతంగా సాగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని పేర్కొన్నారు. టి జి పి ఎస్ సి నిబంధనలకు అనుగుణంగా పరీక్ష జరిగేలా చూడాలని తెలిపారు. దివ్యాంగులు అంద అభ్యర్థులకు ప్రత్యేక గదులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పరీక్ష ప్రశాంతంగా పారదర్శకంగా జరిగేలా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం అదనపు కలెక్టర్ వేణుగోపాల్ టి జి పి ఎస్ సి రీజనల్ కోఆర్డినేటర్ డాక్టర్ జగన్మోహన్ రాజుతో కలిసి ఐ డి ఓ సి కార్యాలయంలో ఉన్న స్ట్రాంగ్ రూమును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ రెహమాన్, జిల్లా పరిపాలనాధికారి గన్య తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయ కూలీలకు సంక్షేమ పథకాలు అందించాలి

**-బి.వెంకట్.జాతీయ కార్యదర్శి**



కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )- వ్యవసాయ కూలీలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి సంక్షేమ పథకాలు అందించాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, శనివారం మచ్చ వెంకటేశ్వర్లు అద్యక్షతన జరిగిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల రోజురోజుకీ పేదరికం పెరిగిపోతోందని విమర్శించారు. ఏ ఆధారం లేని నిరుపేదలకు, వ్యవసాయ కూలీలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి సంక్షేమ పథకాలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకోవడం కోసం ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఆయన తెలిపారు. ఉపాధి కూలీలకు రోజుకి రూ 600 లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంటి స్థలం,సాగు భూమి లేని నిరుపేదలకు ఇంటి స్థలం, సాగు భూములు పంచాలని,సొంత ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. పేదల ఓట్లు కొల్లగొట్టి అదికారంలోకి వచ్చే పార్టీలు కార్పోరేట్ లకు అనుకూలంగా వ్యవహరిస్తున్న తీరు వల్ల దేశంలో నిరుద్యోగం, పేదరికం పెరుగుతుందని అన్నారు. పేదలకు అండగా వ్యవసాయ కార్మిక సంఘం ఉంటుందని, అన్నారు, పార్లమెంటు ఎన్నికల్లో కార్పోరేట్, మతతత్వ బీజేపీని ఓడించాలని ఆయన తెలిపారు, ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా ఇన్చార్జి బుర్రి ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ భూముల్లో సాగు చేసుకుంటున్న, ఇండ్లు నిర్మించుకున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని, పోడు సాగు దారులకు పెండింగ్ లో ఉన్న పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి ముదిగొండ రాంబాబు, నిమ్మల వెంకన్న,గడ్డం స్వామి, జిల్లా ఉపాధ్యక్షులు శెట్టి వినోద, బత్తుల వెంకటేశ్వర్లు, మర్మం చంద్రయ్య, ఆలేటి కిరణ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు మోకాళ్ళ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఓఏఐ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఏరియా జి ఎం కి మెమోరాండం అందజేత

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-ఈనెల 17న ఎస్.టి.పి.పి ఇంజనీర్ కిరిటీ ఎస్ఈ (ఈ,ఎం) పని ఒత్తిడి , విజిలెన్స్ అధికారుల ఎంక్వయిరీ వలన మరణించినట్లు నోటీసు రాసి చనిపోవడం జరిగిందని, అధికారుల సంఘం తరఫున దీనిని వారు తీవ్రంగా భావిస్తున్నట్లుగా సరైన వసతులు లేకున్నా కూడా, సంస్థ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న అధికారుల పరిస్థితిని అర్థం చేసుకోకుండా చేస్తున్న అనాలోచిత చర్యల వలన అధికారుల ఆత్మవిశ్వాసం దెబ్బతిని సంస్థ ఉత్పత్తి , ఉత్పాదకతలపై ప్రభావం పడే అవకాశం ఉందని తెలియజేస్తూ వెంటనే ఈ విషయంపై విచారణ జరిపి తప్పు చేసిన వారిపై తగ్గు చర్యలు తీసుకోవలసినదిగా అలాగే సుదీర్ఘకాలంగా విజిలెన్స్ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న వారిని బదిలీ చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ కొత్తగూడెం ఏరియా సీఎంఓఏఐ కమిటీ , సభ్యులు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు శనివారం మెమోరండం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జీఎం స్పందిస్తూ మరణించిన కిరీటి, ఎస్ఈ (ఈ,ఎం), ఎస్.టి.పి.పి ఆత్మ శాంతించాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది. అలాగే ఉద్యోగులు, అధికారులందరూ కూడా మనో ధైర్యాన్ని కోల్పోకూడదని శనికావేశంలో అనుచిత నిర్ణయాలు తీసుకోకూడదని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ఈ మెమోరాండంను పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా సీఎంఓఎఐ జనరల్ సెక్రెటరీ ఏ. ఉపేందర్ బాబు, జాయింట్ సెక్రెటరీ ప్రదీప్, బీఈసీ సభ్యులు కె.సుమలత, యాదగిరి, కొత్తగూడెం ఏరియా సీఎంఓఎఐ కమిటీ ,సభ్యులు పాల్గొన్నారు.



# కార్మిక సమస్యల పరిష్కారమే ఏఐటీయూసీ లక్ష్యం

**– సింగరేణి పాఠశాలలలో సీబీఎస్ సిలబస్ ను ప్రవేశపెట్టాలి**
**– ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్**

కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్)- కార్మిక సమస్యల పరిష్కారమే ఏఐటీయూసీ లక్ష్యమని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం కొత్తగూడెంలోని ఏఐటియుసి కేంద్ర కార్యాలయం లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గడిచిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ విజయం సాధించిందన్నారు. కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయం నందు గుర్తింపు యూనియన్ గా ఏఐటీయూసీ కార్మికుల పక్షాన నిలబడిందన్నారు. అధికారికంగా గుర్తింపు ధ్రువపత్రం ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం సింగరేణి యాజమాన్యం అందజేస్తుందన్నారు. ఎన్నికల కోడ్ ఉన్నందున కార్మికుల ఉద్యోగ పదోన్నతి, బదిలీలు ఆగిపోయాయి అన్నారు. ఎన్నికల విధి నిర్వహణలో సింగరేణి అధికారులు ఉద్యోగులు సెక్యూరిటీ సిబ్బంది ఎంతో బాధ్యతగా ఎన్నికల విధులను నిర్వర్తించారు. వారికి ఎన్నికల సమయంలో రావలసిన అలవెన్సు అందించలేక పోయారన్నారు. సింగరేణి లోని ప్రతి ఏరియాలో ఉన్న ఆసుపత్రుల నందు సరైన అంబులెన్సును నడపాలన్నారు. స్కాలర్షిప్ మెరిట్ ను 57 మెటీరియల్ స్లాట్స్ గా అనుమతించి అందరికీ అందించాలన్నారు. కార్మికుల పిల్లలు ప్రైవేటు పాఠశాలల నందు చదువుతూ అధిక ఫీజుల భారం కార్మికులపై పడుతుందని చెప్పారు. సంస్థ ద్వారా నడుస్తున్న పాఠశాలల నందు సిబిఎస్ సిలబస్ను ప్రవేశపెట్టి కార్మికుల పిల్లలు




విద్యలో అగ్రగామిగా నిలబడుటకు యాజమాన్యం కృషి చేయాలన్నారు. వేసవి కాలం కావడం వల్ల బహిర్గత గనులలో పనిచేస్తున్న కార్మికులకు మంచినీరు శీతల పానీయాలు అందించాలని యాజమాన్యాన్ని కోరారు.సింగరేణిలో పనిచేస్తున్న కార్మికుల పక్షాన నిలబడి వారి సమస్యలను అనునిత్యం వెంటాడి పరిష్కరించే యూనియన్ ఏఐటీయూసీ నే అని చెప్పారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, మల్లికార్జున్, రమణ మూర్తి, కిష్టఫర్, మాతంగి లింగయ్య, రాములు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యావంతులు గమనించి ఓటు వేయవలసిన సమయం ఇది



**-ఎమ్మెల్యే కోరం కనకయ్య**

టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)- ఎన్నికలు జరగాల్సిన సమయం ఇంకా మరి నాలుగేళ్లు ఉండగా ఎమ్మెల్సీ ఎన్నికలకు ఉప ఎన్నికలు రావడం దురదృష్టకరమని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. టేకులపల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఎన్నికల్లో నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న పోటీ చేస్తున్నారని ఆయనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమయంలో ఈ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో విద్యావంతులు గమనించి ఓటు వేయవలసిన సమయం వచ్చిందని తెలిపారు. గత పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బడుగు బలహీన వర్గాల సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడే వ్యక్తి పోటీ చేసి బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి పై ఓడిపోయారని వివరించారు. ఆయన పేదవాడైన కష్టపడి పైకొచ్చి సంపాదించిన ఆస్తిని సైతం ప్రభుత్వానికి ఇచ్చేసి ప్రజా సమస్యలపై పనిచేస్తున్నారని తెలిపారు. ఈనెల 27న జరిగే ఉప ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నకే మొదటి ప్రాధాన్యత ఓటు వేసి రెండు, మూడు ప్రాధాన్యతలు వేయకుండా ఉంటేనే న్యాయం జరుగుతుందన్నారు. ఒకసారి ఎమ్మెల్సీగా గెలిచి సమయం పూర్తి కాకముందే మళ్ళీ ప్రభుత్వం వస్తుందన్న ఆశతో ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిసి ఎమ్మెల్సీగా రాజీనామా చేయడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. గెలిచి సేవ చేయాలన్న లక్ష్యం ఉన్నవారు ఎమ్మెల్సీగా గెలిపించిన పట్టభద్రులైన నిరుద్యోగులకు న్యాయం చేయాల్సింది పోయి అధికార దాహంతో అక్రమ సంపాదన కోసం రాజీనామా చేయడంతో ఉప ఎన్నిక వచ్చిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నాలుగు నెలల కాలంలోనే ప్రజలందరి మనలను పొందుతున్న ప్రభుత్వం అన్నారు. ప్రజా సమస్యలపై పని చేసే వ్యక్తికి ఓటు వేయాలని తీన్మార్ మల్లన్న గెలిపించాలని కోరారు. ఈ విలేకరులకు సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య దేవా నాయక్, ఎంపీపీ భూక్య రాద, వైస్ ఎంపీపీ ఉండేటి ప్రసాద్, ఎంపీటీసీ ఊకే రామకృష్ణ, మాజీ సర్పంచ్ లు ఇస్లావత్ రెడ్యా నాయక్, బోడ సరిత, నాయకులు మూడు సంజయ్, బండ్ల శ్రీనివాస్, రవీందర్ సింగ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య విద్యలో మెరిసిన పాల్వంచ కుసుమాలు

**-ఎంసెట్ ఫలితాల్లో 278 వ ర్యాంకు**





పాల్వంచ,సూర్య (మేజర్‌న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన అక్కా,చెల్లెళ్ళు వైద్య విద్యలో రాణిస్తున్నారు. శనివారం ప్రకటించిన ఎంసెట్ ఫలితాల్లో పట్టణానికి చెందిన కో-ఆపరేటివ్ సొ సైటీ వైస్ చైర్మన్ కంపెల్లి కనకేశ్వర రావు కుమార్తె కాంపెల్లి కిరణ్మయి పటేల్ ఎంసెట్ వైద్య విభాగం లో 278 ర్యాంకు సాధించి ఔరా అనిపిం చింది. పట్టణంలోని రెజీనా పాఠశాల లో 10వ తరగతి వరకు చదువుకు న్న కిరణ్మయి ఇంటర్మీడియట్ హైద రాబాద్ బాచుపల్లి లోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో 1000 మా ర్కులకు గాను 973 మార్కులు సాధించింది. అనంతరం నిర్వహించిన ఎంసెట్ విభాగం మెడికల్ విభాగం ఫలితాల్లో 278 వ ర్యాంకును సాధించింది. దీంతో కిరణ్మయి తల్లిదండ్రులు సంధ్య, కనకేశ్వరరావులు హర్షం వ్యక్తం చేశారు. అయితే కిరణ్మయి అక్క తన్మయి పటేల్ కూడా గత సంవత్సరం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో సత్తా చాటింది. ఆమె 100 0 మార్కులకు గాను 974 మార్కులు సాధించింది. తన్మయికి ఖమ్మం లోని మమతా మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్‌లో సీటు వచ్చింది. సీటు సాధించింది. చిన్నతనం నుంచి వైద్య వృత్తి పట్ల మక్కువ కలిగిన తమ కుమార్తెలు చదువుల్లో రాణించడం సంతృప్తి కలిగించిందని కనకేశ్వరరావు తెలిపారు. స్థానిక పాఠశాలలో చదివి వైద్య గుర్తింపు తేవడం విశేషం.

# ఖరీఫ్ సీజన్ కు రైతులకు విత్తనాలు ఎరువులు, రుణాలను సకాలంలో అందించాలి

**- అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి**

**- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్**



టేకులపల్లి, సూర్య(మేజర్‌న్యూస్)- ఖరీఫ్ సీజన్ కు రైతాంగానికి ఎరువులు విత్తనాలను సకాలంలో అందించాలని, రైతు రుణాలను మాఫీ చేసి నూతన రుణాల అందించే విధంగా చర్యలు చేపట్టాలని, అకాల వర్షానికి పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు నాయని రాజు, టేకులపల్లి మండల కార్యదర్శి డి వీర బ్రహ్మచారి, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల అమలులో ఇంకా మేనమేషాలు లెక్కపెడుతోందని, ఆరు గ్యారెంటీల ద్వారా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ,ఇప్పటికైనా వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేకపోతే గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతోందని హెచ్చరించారు. రైతాంగ సమస్యలపై ఈ నెల 23న టేకులపల్లి మండల కేంద్రంలో రైతులతో ర్యాలీ నిర్వహించి డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని అధికారులకు సమర్పించనున్నామని, ఇందులో రైతుల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జరుపల సుందర్, పంతులు, లింగ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించాలి



టేకులపల్లి, సూర్య(మేజర్‌న్యూస్)- ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భారత కార్మిక సంఘాల సామాఖ్య (ఐఎఫ్ టియు) అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా కమిటీల పిలుపులో భాగంగా శనివారం ఎంపీడీవోకు వినతి పత్రం సమర్పించడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా ఐఎఫ్ టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ , అఖిలభారత రైతు కూలి సంఘం మండల అధ్యక్షులు గుగులోతు రామచందర్ లుమాట్లాడారు. ఉపాధి హామీ కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా రోజుకు రూ 750 లు చెల్లించాలని, పనిముట్లను సమకూర్చాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో కనీస వసతులు కల్పించాలని కోరారు. గత నెల రోజుల నుండి పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు అకౌంట్లో జమగాని డబ్బులను వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు , కోడం రాజు, జరుపల లక్ష్మ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని ఆశీర్వదించండి



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- వరంగల్, నల్లగొండ, ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని ఆశీర్వదించి గెలిపిం చాలని ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి హైమారెడ్డి అన్నారు. శనివారం టేకులపల్లి మండలంలోని కొత్త తండా గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు ధరావత్ బాలాజీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వరంగల్, నల్లగొండ, ఖమ్మం పట్టభద్రుల ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుం దని,గ్రాడ్యుయేట్లు తమ బంగారు భవిష్యత్తు కోసం నిర్ణయం తీసుకోవాలని అన్నారు. నిరుద్యోగులు ఉద్యోగుల కోసం పోరాటం బిజెపి చేస్తుందని, విద్యావంతులు తప్పకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని, పట్టభద్రులు తమ ఓటు హక్కుతోనే నాంది పలకాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు భూక్య రవి రాథోడ్, పుణ్య నాయక్, వాంకుడోత్ హతిరామ్ నాయక్, సీనియర్ నాయకులు చిక్క వెంకటేశ్వరరావు, గణేష్ నాయక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 20న తీన్మార్ మల్లన్న ఇల్లందుకు రాక.

**-ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి.**



ఇల్లందు టౌన్,సూర్య(మేజర్‌న్యూస్)- ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎంఎల్‌సి ఉప ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ఈనెల 20 వ తేదీన కాంగ్రెస్ పార్టీ ఎంఎల్‌సి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న ఇల్లందు పట్టణానికి విచ్చేస్తున్నట్లు ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని పట్టభద్రులందరు అత్యధికంగా విచ్చేసి జేకే కాలనీ లో జరిగే సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయవలసిందిగా దమ్మాలపాటి వెంకటేశ్వరరావు పట్టభద్రులందరికి విజ్ఞప్తి చేశారు.

# డిసిసి బ్యాంక్ మేనేజర్ గా జి ప్రసన్న ప్రియ బాధ్యతలు స్వీకరణ

చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)- చంద్రుగొండ డిసిసి బ్యాంకు మేనేజర్ గా జి ప్రసన్న ప్రియ బాధ్యతలు స్వీకరించారు. శనివారం ప్రస్తుత బ్యాంకు మేనేజర్ రాగమయి నుంచి బాధ్యతలు స్వీకరించారు. ప్రసన్న ప్రియ సారపాక డిసిసి బ్యాంకు నుండి బదిలీపై వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న రాగమయి కొత్తగూడెం డిసిసి బ్యాంకుకు బదిలీపై వెళ్లారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మేనేజర్ ను బ్యాంక్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.



# జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయండి

**-జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్**






కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు లో జూన్ 8న జరిగే జాతీయ అదాలత్ లో ఎక్కువ కేసుల పరిష్కారం కోసం కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్ శనివారం జిల్లా కోర్టు కాన్ఫరెన్స్ హాల్ లో పోలీస్ అధికారులు, ఇన్సూరెన్స్ కంపెనీ న్యాయవాదులతో జరిగిన సమీక్ష సమావేశంలో తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు తమ కేసులను వీలైనంత త్వరగా పరిష్కరించుకోవాలని తెలిపారు. మోటార్ వాహన ప్రమాద బాధితుల కేసులలో కక్షిదారులకు న్యాయం జరగాలని సూచించారు. లోక్ అదాలత్ లో రాజీపడటం వలన కక్షిదారులకు సమయము,డబ్బు వృధా కాజాలదని తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీ వారిగా పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని న్యాయమూర్తి సూచించారు. ఈ సందర్భంగ న్యాయమూర్తి పోలీస్ స్టేషన్స్ వారిగా పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కాంపౌండ్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్, ఇ -పెట్టి చాలన్ కేసులను సత్వరమే పరిష్కరించుకోవాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. రాజీ పడదగిన క్రిమినల్, సివిల్, మనోవర్తి, మోటార్ వాహన ప్రమాద కేసులు, బ్యాంకు కేసులను పరిష్కరించుకొనుట కొరకు కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి.రామారావు, మూడో అదనపు జూనియర్ సివిల్ జడ్జి వి.శివ నాయక్, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, కొత్తగూడెం డిఎస్ పి అబ్దుల్ రెహమాన్, పి పీలు పోసాని రాధాకృష్ణమూర్తి, నాగిరెడ్డి, ఎక్సైజ్ అధికారులు, స్టేషన్ హౌస్ ఆఫీసర్స్, ఇన్సూరెన్స్ కంపెనీ కి సంబంధించి సీనియర్ న్యాయవాదులు కొత్తపల్లి రామారావు, బండారుపల్లి గంగాధర్, అంబటి రమేష్, ఏవో

# టిఎస్ స్థానంలో టిజిగా మార్చాలి

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా**
**-అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీ**



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) - పి ఎస్ యు, ప్రభుత్వ రంగ సంస్థలు, ఏజెన్సీలు పేర్లలో టిఎస్ బదులుగా టిజి గా మార్చాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్ర అబ్రియేషన్స్ సూచించే ‘టీఎస్’ స్థానంలో టీజీని వినియోగించేందుకు కేంద్రం అనుమతిస్తూ గెజిట్ జారీ చేసినట్లు తెలిపారు. మార్చి నెలలో వాహనాల రిజిస్ట్రేషన్ కు సంబంధించిన అనుమతులు రాగా, తాజాగా అన్ని ప్రభుత్వ వ్యవహారాల్లో టీఎస్ కు బదులుగా టీజీని వినియోగించేందుకు అనుమతి జారి చేసినట్లు తెలిపారు. ఈ మేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంస్థలు, పీఎస్ యులు, ఏజెన్సీల పేర్ల ముందు టిఎస్ కు బదులు టిజి గా మార్చాలని ఆదేశించారు. ఉదాహరణకు టీఎస్ఎన్పిడిసిఎల్ పేరును ఇక నుండి టిజిఎన్పిడిసిఎల్ గాను, టీఎస్ఆర్టీసీ పేరును టిజిఆర్టీసీగా మార్చాలని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు శనివారం సర్క్యులర్ జారీ చేసినట్లు ఆమె పేర్కొన్నారు. జిల్లాలోని పబ్లిక్ సెక్టార్ యూనిట్లు, ఏజెన్సీలు, స్వయంప్రతిపత్తి గల సంస్థలు, ప్రభుత్వ సంస్థలన్నీ ఇకపై వాటి పేర్లను టిజితో ప్రారంభమయ్యేలా మార్చుకోవాలని ఆమె సూచించారు. లెటర్ హెడ్లు, రిపోర్టులు, నోటిఫికేషన్లు, అధికారిక వెబ్ సైట్లు, ఆన్లైన్ ఫ్లాట్ ఫార్మ్, పాలసీ పేపర్లు, జీవోలు, ఇతర అధికారిక కమ్యూనికేషన్లన్నింటిపై టీఎస్ స్థానంలో టీజీగా మార్చాలని ఆమె పేర్కొన్నారు. శాఖలు ద్వారా భవిష్యత్తులో నిర్వహించే ఉత్తర, ప్రత్యుత్తరాలలో టీఎస్ కు బదులుగా టీజీని ముద్రించాలని ఆయన సూచించారు. ఈ మేరకు తీసుకున్న చర్యలపై ఈ నెల 25వ తేదీలోపు అన్ని శాఖల అధికారులు నివేదికలు పంపాలని, అట్టి నివేదికలు క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదికలు పంపనున్నట్లు కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.

# ఉపాధి హామీ సామాజిక తనిఖీలకు సహకరించండి - ఎంపీడీవో




అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్) - మండలంలో జరిగిన ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీ బృందానికి సిబ్బంది సహకరించాలని ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి కోరారు. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో శనివారం ఎంపీడీవో కోఆర్డినేటర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ 1-4- 2023 నుండి 31-3-2024 సంవత్సరతర ఉపాధి హామీ పనుల మూడవ విడత సామాజిక తనిఖీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండల వ్యాప్తంగా ఉన్న అన్ని పంచాయతీల్లో సామాజిక తనిఖీల బృందం ఉపాధి హామీ పనులకు సంబంధించిన రికార్డులను పరిశీలిస్తారని, వారికి పంచాయతి- ఉపాధి హామీ సిబ్బంది సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ ప్రమీల, ఎస్ఆర్పి చెన్నకేశవుడు, పంచాయతీ కార్యదర్శులు, సామాజిక తనిఖీ బృందం, ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి తిరునాళ్ల సందర్భంగా ప్రత్యేక పూజలు..



దమ్మపేట, సూర్య(మేజర్‌న్యూస్) - మండల కేంద్రంలో ఉన్న శ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి తిరునాళ్లు ప్రారంభ రోజు సందర్భంగా అమ్మవారి ఆలయంలో శనివారం తిరునాళ్ల కమిటీ సభ్యులు ప్రత్యేక పూజ కార్యక్రమాలను పట్టణ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ తిరునాళ్ల కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అత్తులూరి వెంకటరామారావు, ఏఎంసీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, మండల నాయకులు చిన్న శెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, చిన్నశెట్టి చిట్టిబాబు, రమేష్, చిన్న శెట్టి గోపి, చిన్న శెట్టి శశి, అప్పారావు, జంగాల చిన్న పుల్లారావు, భాస్కర రావు,పగడాల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల ప్రథమ సంవత్సరం ప్రవేశం కొరకు స్పాట్ కౌన్సిలింగ్



దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్)- మండల కేంద్రం లో ఉన్న తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల (బాలికల )జూనియర్ కళాశాల అంకంపాలెం లో మొదటి సంవత్సర%శీ% ప్రవేశం కొరకు ఈనెల 23వ తేదీ ఉదయం 9.00 గంటలకు టి టి డబ్ల్యు ఆర్ జె ఆర్ కాలేజీ (బాలకలు )భద్రాచలం నందు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని ఖమ్మం రిజియిన్ కోఆర్డినేటర్ టీవీ రాజు, అంకంపాలెం కళాశాల ప్రిన్సిపాల్ బి. డేవిడ్ లు సంయుక్తంగా ప్రకటన విడుదల చేసారు. 2023-24 సవంత్సరంలో 10 వ తరగతి పాస్ అయినా విద్యార్థిని లు మాత్రమే స్పాట్ కౌన్సిలింగ్ కి హాజరు అవ్వగలరని తెలిపారు, విద్యార్థులందరూ తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ అయినా టీసీ, ఎస్ ఎస్ సి మర్క్స్ మెమో, స్టడీ అండ్ కండక్ట్, కులం, లేటెస్ట్ ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, స్పోర్ట్స్ సర్టిఫికెట్స్, పాస్ ఫొటోస్ తో హాజరుకావాలని ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా శ్రీ వాసవి అమ్మవారి జన్మదిన మహోత్సవము

కొత్తగూడెం టౌన్ సూర్య (మేజర్ న్యూస్)- స్వస్తిశ్రీ చాంద్రమానేన క్రోధి నామ సంవత్సర వైశాఖ శుద్ధ దశమి శనివారం రోజు జగన్మాత అయిన శ్రీ వాసవిదేవి జయంతి సందర్భముగా అమ్మవారికి అభిషేకములు, పూజలు, హారతుల సేవ కార్యక్రమములు కొత్తగూడెం లో గల వాసవి క్లబ్, వనిత క్లబ్, ఆర్య వైశ్య అన్నదాన సత్రము కమిటీ, శ్రీ శ్రీ శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయం కమిటీ సభ్యులు అంగరంగ వైభవంగ నిర్వహించడం జరిగింది. సాయంకాలం అభిషేకం, అమ్మవారికి జ్యోతి పూజ, పల్లకి సేవా, గ్రామోస్తవం, గోత్రనమాలతో జ్యోతి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆలయ ప్రధాన అర్చకులు దండిభోట్ల మూర్తేశ్వర శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో కంభంపాటి దుర్గా ప్రసాద్, మొరిశెట్టి భవాని ప్రసాద్, పల్లపోతు వాసు, అబిద్, కూర శ్రీధర్, ముక్కా మధు, పల్లపోతు సాయి, మొరిశెట్టి అనీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# వేసవి సెలవుల్లోనే ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు పూర్తి చేయాలి




**-టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి**

కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)- ఉపాధ్యాయుల పదోన్నతులకు ఏర్పడిన న్యాయపరమైన ఆటంకాలన్ని తొలగిపోయినందున గత అక్టోబర్‌లో అర్ధాంతరంగా నిలిపివేసిన బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను వెంటనే పునఃప్రారంభించాలని, గిరిజన సంక్షేమ పాఠశాలలు, గురుకులాల్లో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులను కూడా వేసవి సెలవుల్లోనే పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక టీచర్స్ భవన్‌లో జిల్లా అధ్యక్షుడు బి కిషోర్ సింగ్ అధ్యక్షతన నిర్వహించిన సంఘ కార్యకర్తల సమావేశంలో చావ రవి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తొమ్మిదేళ్ళుగా పదోన్నతులు, ఆరేళ్ళుగా బదిలీలు లేక ఉపాధ్యాయులు, విద్యార్థులకు తీరని నష్టం జరుగుతున్నదని, సకాలంలో స్పందించి సమస్యలను పరిష్కారం చేయటంలో విద్యాశాఖ కమీషనర్ శ్రీదేవసేన నిర్లక్ష్యం కారణంగానే పదోన్నతుల్లో ప్రతిష్ఠంభన ఏర్పడిందన్నారు. ఇటీవల ఎన్సీటిఈ ఇచ్చిన వివరణ, హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల ప్రకారం పదోన్నతులకు ప్రధానోపాధ్యాయులు, పాఠశాల స్థాయి మారని సందర్భంలో , 2010 ఆగష్టు 23 పూర్వం నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ తో నిమిత్తం లేకుండా పదోన్నతులు ఇవ్వాలని స్పష్టం చేయబడినందున ఉపాధ్యాయుల్లో టెట్ టెన్షన్ నుండి ఉపశమనం లభించిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గురువారం యుయస్పిసి, జాక్టో ప్రతినిధులతో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం చర్చలు జరిపారని, ఆ సందర్భంగా ఎన్నికల సంఘం అనుమతితో పదోన్నతులు, బదిలీల నిర్వహిస్తామని ఇచ్చిన హామీ అమలుకు సత్వరమే పూనుకోవాలని కోరారు. విద్యాశాఖ వైఫల్యాల కారణంగా ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి రోజురోజుకి దిగజారిపోతుందన్నారు. ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నిర్వహణలో సైతం విద్యాశాఖ అసమర్థత వెల్లడైందన్నారు. భద్రాద్రి జిల్లా నుండి దరఖాస్తు చేసిన వారికి హైదరాబాదు, మెదక్ జిల్లా నుండి అప్లై చేసినవారికి ఖమ్మం, సత్తుపల్లి లో టెట్ పరీక్ష కేంద్రాన్ని కేటాయించటాన్ని టిఎస్ యుటిఎఫ్ తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. ట్రెజరీల్లో ఆమోదం పొంది ఆర్థికశాఖ వద్ద పెండింగ్ లో ఉన్న బిల్లులన్నింటినీ వరుసక్రమంలో తక్షణమే విడుదల చేయాలని, బకాయిపడిన 4 వాయిదాల డిఎలను విడుదల చేయాలన్నారు. నూతన ఉపాధ్యాయుల నియామకాలు జరిగేవరకు పాఠశాలల్లో విద్యావాలంటీర్లను, పారిశుధ్య నిర్వహణకు కార్మికులను నియమించాలని, అసంపూర్తిగా ఉన్న మనఊరు - మనబడి పనులకు నిధులు కేటాయించి సత్వరమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బి రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ కృష్ణ, కోశాధికారి ఎస్ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు రాజయ్య, బిక్కు, నాయకులు శంకర్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యా సంస్థలను నిలబెట్టే బాధ్యత ప్రజా ప్రతినిధులదే

**-అలుగుబెల్లి నర్సిరెడ్డి**




కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)- ప్రభుత్వ పాఠశాలల నుండి కళాశాలల వరకు క్రమంగా విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుందని అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. శనివారం శనివారం స్థానిక టీచర్స్ భవన్ లో నిర్వహించిన సమావేశంలో అయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో చిన్న, చిన్న సమస్యలను పరిష్కరించకపోవుట వలన తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ విద్యా సంస్థలలో చేర్చుటకు వెనుకాడుతున్నారన్నారు. అప్పులు చేసి, ఆస్తులు అమ్ముకొని ప్రైవేటు పాఠశాలల్లో, కళాశాలల్లో చదివిస్తున్నారన్నారు. స్థానిక సంస్థలైన గ్రామ పంచాయితీ వార్డు మెంబర్, సర్పంచ్, మున్సిపాలిటీ కౌన్సిలర్స్, ఛైర్పర్సన్స్, మున్సిపల్ కార్పొరేషన్ల కార్పొరేటర్లు, మేయర్లు, శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, పార్లమెంటు సభ్యులు ప్రభుత్వ పాఠశాలల, కళాశాలల సమస్యల పరిష్కారము కొరకు ప్రాతినిధ్యం చేయాలని కోరారు. గత మూడు సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాలల్లో సర్వీసు పర్సన్స్ లేకుండా నిర్వహిస్తున్న సందర్భములో అధికారపార్టీ ప్రజా ప్రతినిధులు ఏ ఒక్కరూ మాట్లాడిన సందర్భము లేదని, తాను అనేక సందర్భాలలో ఈ విషయముపై మాట్లాడినప్పుడు ఇతర ప్రజా ప్రతినిధులు కనీసం మద్దతుగా కరువైందన్నారు. రాష్ట్రంలో అధికారపార్టీ మారినందున, ప్రస్తుత అధికారపార్టీ ప్రజా ప్రతినిధులందరు ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలల సమస్యల పరిష్కారములో ముందుండాలని విజ్ఞప్తి చేసారు. ప్రైవేటు పాఠశాలల, కళాశాలల ప్రచార హోరీరు వలన తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందులతో ఉన్నప్పటికీ, తల తాకట్టు పెట్టుకొని ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో చేర్పిస్తున్నారన్నారు. ప్రజా ప్రతినిధులందరు ప్రభుత్వ పాఠశాలలకు, కళాశాలలకు వెన్నుదన్నుగా ఉండి ప్రజలను ప్రోత్సహించినట్లయితే, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదివిస్తారన్నారు. ఇంటర్మీడియట్ విద్యలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ఐదు రకాల రెసిడెన్షియల్ స్కూల్స్, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలున్నాయని తెలిపారు. జిల్లాలో ఉన్న ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులందరికీ సరిపోయే సీట్లున్నాయని, అయినా ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో చేరుతున్నారన్నారు. కొత్తగూడెం, భద్రాచలం పట్టణాలలో డిగ్రీ కళాశాలలున్నాయని, ఈ కళాశాలల్లో కూడా సీట్ల మేరకు విద్యార్థులు చేరటం లేదని, ప్రజా ప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకోవటం ద్వారా మాత్రమే ప్రభుత్వ విద్యా సంస్థలు నిలబడుతాయని అభిప్రాయపడ్డారు. ఈ కృషిలో తాను ముందుటానని తెలియజేసారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి, రాష్ట్ర కార్యదర్శ బి రాజు, జిల్లా అధ్యక్షులు బి కిషోర్ సింగ్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ కృష్ణ ,కోశాధికారి ఎస్ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ మన బూర్గంపాడు నూతన కార్యవర్గం ఎన్నిక

బూర్గంపాడు,సూర్య (మేజర్ న్యూస్) - బూర్గంపాడు మండలం సారపాక ప్రెస్ క్లబ్ ఆఫ్ మన బూర్గంపాడు కార్యాలయంలో ప్రెస్ క్లబ్ ఆఫ్ మన బూర్గంపాడు జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గడిచిన మూడు సంవత్సరాల కాలంలో కార్యకలాపాలను సమీక్షించి రాబోయే కాలంలో నిర్వహించాల్సిన కార్యక్రమాలు న్యూస్ సేకరణ తదితర అంశాలపై కార్యాచరణ చేపట్టుటకు తాను నూతన కమిటీని ఎన్నిక చేసినట్లు ఎన్నికల అధికారి శ్రీరామ్ బృహస్పతి తెలియపరిచారు. అధ్యక్షులుగా డొంకన చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు దామెర ఆదినారాయణ, శెనగ మల్లేష్, ప్రధాన కార్యదర్శి ఆకుల రఘు, కార్యదర్శి రుషి కుమార్, ట్రిజరర్ మచ్చ సురేష్, జాయింట్ ట్రెజరర్ ఎం సతీష్, కల్చరల్ అండ్ స్పోర్ట్స్ ఇన్చార్జిగా శెట్టి గోపి తో పాటు మరో ఆరుగురు సభ్యులు టీం కోఆర్డినేషన్ ఇన్చార్జి బియాని మురళి, గౌరవ అధ్యక్షులు ముత్యాల శేఖర్ గౌరవ సలహాదారులుగా శ్రీరాం బృహస్పతి, కనుకు రమేష్, దామోదర రావు ,కృష్ణారావు, ముంతాజ్, వీరితోపాటు కొంతమందిని సభ్యులుగా ఎన్నిక చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు.



# అక్రమ తవ్వకాలు మీకు కనబడడం లేదా సారూ...

**-ఫిర్యాదు చేసినా పట్టించుకోని వైనం**

**-నిద్రమత్తులో అధికారులు**

**-అధికారుల మౌనం వెనుక అంతర్యమేమిటి?**





చర్ల, సూర్య (మేజర్ న్యూస్)-చర్ల మండల కేంద్రంలోని సూపర్ బజార్ ఏరియాలో ఉన్న చెరువులో గత వారం రోజులుగా ఎటువంటి అనుమతులు లేకుండా తవ్వకాలు చేపడుతున్నారు. ఈ విషయమై స్థానికులు రెవెన్యూ,నీటి పారుదల శాఖ అధికారులకు సమాచారం ఇచ్చినా వారు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు దారితీస్తోంది. మండలంలో ఎక్కడైనా మట్టి, ఇసుక తవ్వకాలు చేస్తున్నారనే సమాచారం వచ్చిన వెంటనే అక్కడికి వెళ్లి ఆ యంత్రాలను,రవాణా చేస్తున్న ట్రాక్టర్లను సీజ్ చేసి రెవెన్యూ కార్యాలయానికి తరలించి జరిమానా విధించే రెవెన్యూ అధికారులకు తమ కార్యాలయానికి కూతవేటు దూరంలో గత వారం రోజులుగా ఎటువంటి అనుమతులు లేకుండా తవ్వకాలు జరుపుతున్నా కనబడడం లేదా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. సామాన్యులకు ఒక న్యాయం బడాబాబులకు మరొక న్యాయమా అని మండిపడుతున్నారు. తవ్వకాల గురించి,తమ ఇబ్బందుల గురించి తెలియపరుస్తూ ఆయిల్ బంక్ ఏరియా ప్రజలు నాలుగు రోజుల క్రితం చర్ల తహసిల్దార్ కు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు శూన్యం. సిబ్బంది సెలవులో ఉన్నారు అని చెబుతూ తాత్సర్యం చేస్తున్నారని ప్రజలు అంటున్నారు. సామాన్య ప్రజలు తమ ఇంటి స్థలాన్ని చదును చేసుకోవడానికో లేక రైతులు మిర్చి కల్లాలలో ఇసుకను పరుచుకునేందుకో ఒక ట్రక్కు ఇసుక,మట్టి తీసుకు వస్తుంటే మాత్రం ఏకంగా మండల స్థాయి అధికారులే రంగంలోకి దిగి సీజ్ చేసి జరిమానాలు విధించిన దాఖలాలు ఈ మధ్యకాలంలో ఎన్నో ఉన్నాయని మరి అదే మండల స్థాయి అధికారులకు సూపర్ బజార్ ఏరియాలో చెరువు తవ్వకాల గురించి ఎందుకు పట్టదని ప్రజలు ఆగ్రహిస్తున్నారు. చెరువులో ఇష్టం వచ్చినట్టు ఎక్కడిక్కడ కాలువలు తవ్వుతుంటే ఆ కాలువల్లో గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు నీరు నిలిచి దుర్వాసన వస్తుందని, దోమలు కూడా వృద్ధి చెందుతున్నాయని మండలంలో విష జ్వరాల వ్యాప్తి ఉన్న నేపథ్యంలో ప్రజా ఆరోగ్యం పరిస్థితి ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి అనుమతులు లేకుండా జరుపుతున్న తవ్వకాలను ఆపివేసే దిశగా ఆదేశాలు ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.